7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

DOWNLOAD APP
విశ్వంవాయిస్
DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్
ముఖ్య విశేషాలు:
* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 262 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 12 మే 2024 | పేజీలు : 12 | వెల: 2/-



## తొలి సంతకం.. మెగా డీఎస్సీపైనే..

- వికలాంగులకు ప్రతి నెలా రూ.6 వేల పెన్షన్
- సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
- నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్
- నరరూర రాక్షసులను కాదు...నడిపించే నాయకున్ని ఎన్నుకోండి
- నంద్యాల ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- భూమి మనది రా.. ఈ జగన్ ఎవుడురా...అనే పాటను సభలో ప్రజలకు వినిపించిన చంద్రబాబు

వివరాలు 7లో..

## ఇంటింటి మేలుకు మళ్లీ వైసీపీనే

# గెలిపించండి..

- పిఠాపురం ఎన్నికల ప్రచారంలో జగన్ విజ్ఞప్తి
- సాధ్యం కాని హామీలతో చంద్రబాబు మేనిఫెస్టో
- పొరపాటున బాబుకు ఓటేస్తే మోసపోయినట్లే
- బాబును నమ్మడం కొండ చిలువ నోట్లో తలపెట్టడం
- కూటమికి ఓటేస్తే పథకాలన్నిటింకీ ముగింపే
- బాబు గత ఎన్నికల మేనిఫెస్టో చెత్తబుట్ట దాఖలు
- చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం ఇదే
- 2.70,000 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోనే వేసాం
- ఐదేళ్లలో ఇంటింటి అభివృద్ధి, పథకాల కొనసాగింపు
- ఐదేళ్ళలో 2.31 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- వంగా గీతను డిప్యూటీ సీఎంను చేస్తాను

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఐదేళ్ళ కాలంపాటూ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఈ 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత కూడా వచ్చే ఐదేళ్ల పాటూ ఇంటింటికి యధావిధిగా కొనసాగాలంటే మళ్లీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించమని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతులెత్తి నమస్కరించి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కాకినాడ జిల్లా పిఠాపురంలో ఉప్పాడ బస్ స్టాండ్ సెంటర్లోని సభలో ఆయన మాట్లాడుతూ ఎన్.డి.ఏ. కూటమి మోసాలను ఎండగట్టారు. మన పార్టీ, మీ పిఠాపురం



ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతను గెలిపిస్తే మీ ప్రాంతీయులు గర్వపడేలా

వివరాలు 2లో..





## మహనీయుడు వైఎస్ఆర్ స్ఫూర్తితోనే జోడోయాత్ర ప్రారంభించా..

**కడప, విశ్వం వాయిస్ న్యూస్ :**

తన భారత్ జోడో యాత్రకు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డే స్ఫూర్తి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల గెలుపునూ కాంక్షిస్తూ రాహుల్ గాంధీ శనివారం కడపలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసినప్పుడు

వివరాలు 2లో..



## జగన్ వేధింపులతో పక్కరాష్ట్రాలకు పరిశ్రమల పరార్!

వివరాలు 7లో..

## నేటితో ముగిసిన ప్రచారం

### పార్టీలు, అభ్యర్థులకు ఈసీ కీలక సూచనలు





**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

సుమారు రెండు నెలలు.. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి రాజకీయ పార్టీల ప్రచార హోరు కొనసాగించారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. మైకులు, డిజే సౌండ్?లతో సాగిన ఎన్నికల ప్రచారం మరికొన్ని గంటల్లోనే ఫుల్ స్టాప్ పడనుంది. ఎల్లుండి జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో మరో కీలక ఘట్టం ముగియనుంది. దీంతో అన్ని జిల్లా ఎన్నికల యంత్రాంగం, పోలీస్ అధికారులు చివరి 48 గంటల్లో, పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వివరించారు. హింసకు, రీపోలింగ్?కు తావు ఇవ్వకుండా పోలింగ్?ను ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల డీఈవోలను, ఎస్పీలను

వివరాలు 2లో..

## సొంతూర్లకు ఓటర్లు.. ప్రత్యేక బస్సులు నడపండి..

### ఆర్టీసీఎండీకి చంద్రబాబు లేఖ




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీలన్నీ ఎన్నికలు సిద్ధమయ్యాయి. అటు ఓటర్లు సైతం పోలింగ్‌కు సిద్ధమవుతున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల్లో ఓటర్లు సొంతూర్లకు పయనమవుతున్నాయి. అయితే బస్టాండ్ల, బస్సులు హౌస్ ఫుల్ అయిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఆర్టీసీ రిజర్వేషన్ వెబ్ సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో సీట్ల రిజర్వేషన్ల విషయంలో ప్రయాణికులు ఇక్కట్లు

వివరాలు 2లో..

## షర్మిలను గెలిపించండి..

### వైఎస్ విజయమ్మ



**కడప, విశ్వం వాయిస్ న్యూస్ :**

పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ.. ఏపీ సీఎం జగన్ తల్లి వైఎస్ విజయమ్మ కీలక ప్రకటన చేశారు. కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిలకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి

వివరాలు 2లో..

ఓటరు కార్డు కనిపించడం లేదా.. ?
ఓటు ఎలా వేయాలి అని ఆలోచిస్తున్నారా.. ?

ఎన్నికల పర్వం దేశానికి గర్వం
సార్వత్రిక ఎన్నికలు 2024

కంగారు పడాల్సిన అవసరం లేదు..!

ఓటరు కార్డుకి బదులుగా 12 రకాల ఇతర గుర్తింపు కార్డులలో ఏదో ఒక ఫోటో గుర్తింపు కార్డు పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు...




ఓటరు కార్డు లేని సందర్భములో 12 రకాల ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డులు

కాల్ టోల్ ఫ్రీ 1950

గమనిక : ఓటరు సమాచార స్లిప్ పోలింగ్ కేంద్రం వద్ద గుర్తింపు కార్డుగా పరిగణించబడదు. సెల్ ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ కేంద్రం లోపలకి అనుమతించబడవు.



హిమాన్షు శుక్లా, ఐ.ఎ.ఎస్.,
కలక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి,
డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా,
అమలాపురం.



## చంద్రబాబు కుటుంబం నుంచి ఐదుగురు పోటీ

### బొత్స సత్యనారాయణ

- ఓటమి భయంతో చంద్రబాబులో అసహనం పెరిగిపోయిందన్న బొత్స
- లోకేశ్ అడ్డదారుల్లో పదవులు పొందారని విమర్శ
- జగన్ టార్గెట్ 175కి 175

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎన్నికల్లో టీడీపీ కూటమి ఓడిపోతోందనే భయం, అసహనం చంద్రబాబులో పెరిగిపోతున్నాయని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చంద్రబాబు

వివరాలు 2లో..

## ఏపీకి కదిలిన ఓటర్లు..

### కిక్కిరిసిన హైదరాబాద్ - విజయవాడ హైవే

- ఏపీ అసెంబ్లీ పోలింగ్‌కి మరొక్క రోజే సమయం
- హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు బయలుదేరిన ఏపీ వాసులు
- హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు ఇంకా రోజు మాత్రమే మిగిలివుంది. నేటితో (శనివారం) ప్రచారం ముగియనుండగా.. ఎల్లుండి సోమవారం ఓటింగ్ జరగనుంది. దీంతో బతుకుదెరువు, ఉద్యోగ, ఉపాధి, ఇతర కారణాలతో వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ఏపీ వాసులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వస్థలాలకు తరలివెళ్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో కదలి వెళ్తున్నారు. వారాంతం కూడా కావడంతో శుక్రవారం రాత్రి నుంచి హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లేవారి సంఖ్య భారీగా పెరిగింది. దీంతో రోడ్లన్నీ రద్దీగా మారిపోయాయి. సొంత వాహనాల్లో వెళ్లేవారి సంఖ్య అధికంగా ఉండడంతో హైదరాబాద్– విజయవాడ హైవేపై ఒక్కసారిగా భారీ రద్దీ పెరిగిపోయింది. పలుచోట్ల ట్రాఫిక్‌జాములు అవుతున్నాయి. శనివారం వేకువజాము నుంచి ఈ పరిస్థితి మరింత ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. శనివారం వేకువజాము నుంచి చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు బారులు కనిపించాయి. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో హయత్‌నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.


# ఎడిటర్ వాయిస్

## భయం.. భయం..

ఎన్నికల ఫలితాలు తాము ఊహించిన విధంగా బిజెపికి అనుకూలంగా ఉండవన్న భయాలు అటు కమలనాథులనూ మరోవైపు కార్పొరేట్లనూ గజగజ వణికిస్తున్నాయి. ఫలితంగా మొదటి విడత పోలింగ్ అనంతరం ప్రధానమంత్రి సైతం తన స్థాయిని మరచి ప్రతిపక్షాలు అధికారానికి వస్తే మంగళసూత్రాలు గుంజుకుంటారనీ, సంపదను మైనార్టీలకు కట్టబెడతారంటూ ఊరూరా విద్వేష వ్యాఖ్యలు చేశారు. రెండో విడత ముగిశాక తన అనుంగు మిత్రులైన అదానీ, అంబానీల పైనే వారు కాంగ్రెస్‌కు ట్రక్కులనిండా డబ్బు తీసుకెళ్లి ఇచ్చారని బహిరంగంగా విమర్శలు చేసే స్థాయికి వెళ్లారు. మూడో విడత పోలింగ్ జరిగిన రోజునే హర్యానాలోని బిజెపి ప్రభుత్వానికి మద్దతునిచ్చిన ముగ్గురు ఇంటిపెండెంట్ ఎమ్మెల్యేలు తమ సపోర్ట్ ఉపసంహరించడంతో అది మైనారిటీలో పడింది. మరోవైపున ఇటువంటి అనుమానాలవల్ల స్టాక్ మార్కెట్ కూడా అతలాకుతలం అవుతోంది. గురువారం ఒక్కరోజునే 7.30 లక్షల కోట్ల రూపాయల విలువ చేసే సంపద ఆవిరైందంటే ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో బోధపడుతుంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.400 లక్షల కోట్ల నుంచి రూ.393.73 లక్షల కోట్లకు పడిపోగా అన్ని మార్కెట్ సూచీలు రోజంతా నష్టాల వైపే పరుగులు తీశాయి. మొత్తమ్మీద నరేంద్ర మోడీ నాయకత్వాన సాగుతున్న కార్పొరేట్ మతతత్వ కూటమి పాలన తుది ఘడియలకు చేరుకుంటోందన్న హేతువులు అన్ని వైపులనుండీ కానవస్తున్నాయి.

లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లను సాధించడమే లక్ష్యమని ఊదరగొడుతూ బిజెపి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. పది సంవత్సరాల పదవీ కాలంలో నరేంద్రమోడీ పెద్దఎత్తున దేశ విదేశీ కార్పొరేట్లకు అనుకూల విధానాలు అమలు చేసినందుకు ప్రతిఫలంగా కార్పొరేట్ మీడియాలో ఇప్పటికీ ఆ ప్రచారమే హోరెత్తిస్తోంది. అయితే, ఒక్కో విడత పోలింగ్ ప్రక్రియ ముగిసే కొద్దీ మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమికి అంత సీన్ లేదన్న విషయం లోకానికి స్పష్టమౌతూ వచ్చింది. దానికి తగ్గట్టుగానే ప్రధానమంత్రి, ఆయన సహచరుల ప్రచారశైలి కూడా మారుతూ వచ్చింది. నిజానికి తమ పదేళ్ల పాలనలో దేశానికి ఏం మేలు చేశారో ప్రజలను ఎంతలా ఆదుకున్నారో చెప్పి మరో ఐదేళ్లలో ఇంకేమేం చేస్తారో వారు వివరించి వుండాల్సింది. కానీ పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో పేదల జీవనం కష్టంగా మారింది కనుక దీనిపై ఎన్నికల ప్రచారంలో మోడీ పరివారం మాట్లాడటం లేదన్నది సుస్పష్టం. ఆశ్రిత పెట్టుబడిదార్లకు దోచిపెట్టడం మినహా ఈ సర్కారు చేసిందేమీ లేదు. నల్లధనం లేకుండా చేస్తానని చెప్పిన ప్రధాని ఇప్పుడు అదానీ, అంబానీ కాంగ్రెస్‌కు నల్లడబ్బు ఇస్తున్నారని చెబుతున్నారంటే దేశంలో ఇంకా నల్లడబ్బు ఉందని ఆయనే ఒప్పుకున్నట్టు కదా! మరి అంత డబ్బు చేతులు మారుతుంటే తమ పాలనలో సమర్ధవంతంగా పని చేస్తోందని చెప్పే ఇడి ఏంచేస్తుందో ప్రధాన మంత్రే చెప్పాలి.

ఉత్తర భారతదేశంలో ప్రధానంగా యుపి, బీహార్, ఢిల్లీ, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ఇండియా వేదిక పార్టీల మధ్య సర్దుబాట్లు కుదిరినందున బిజెపి వ్యతిరేక ఓటు గరిష్టంగా పూల్ అవుతున్న నేపథ్యంలో 'ఇండియా' పార్టీల సీట్ల పెరుగుదల, బిజెపి దిగజారుడు ద్యోతకమవుతోంది. కేరళ, తమిళనాడుల్లో కమలం ఖాతా తెరవబోదనీ, కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా లాంటి రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు తగ్గుతాయని ఇప్పటికే తేలిపోయింది. ప్రస్తుతం దేశ ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఏ భావోద్వేగాలకూ అంతలా గురి కాకుండా గత పదేళ్ల మోడీ పాలనలో పెరిగిన ధరలు, దిగజారిన ఉపాధి, తరిగిన కొనుగోలు శక్తి వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. సిఎస్‌డిఎస్–లోక్‌నీతి వంటి సర్వేలూ దానినే సూచించాయి కూడా! సోమవారం జరగనున్న పోలింగ్‌లోనూ బిజెపికి ఆశించినన్ని సీట్లు దక్కడం కష్టమని తేలిపోతోంది. దేశంలో ఇండియా వేదిక పార్టీలదే గెలుపని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వం ఏర్పాటవుతుందన్న అశాభావం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం దేశంలో మరిన్ని మార్పులు చోటు చేసుకోవచ్చు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ప్రతి నియోజకవర్గంలో టఫ్ ఫైట్

## ఓటర్లకు ఎరగా డబ్బుల పంపిణీ

## గతానికి భిన్నంగా నాలుగు రోజుల ముందే పని పూర్తి

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికల సందడి క్లైమాక్స్ కి చేరుకుంది! ఎన్నికల ప్రచారానికి శనివారం చివరి రోజు కావడంతో ప్రచారాలు పీక్స్ కి చేరుతున్నాయి. ఈ సమయంలో ఓటుకు నోటు అంశం హాట్ టాపిక్ గా మారింది. అందుతున్న సమాచారం, జరుగుతున్న ప్రచారం ప్రకారం... ఏపీలో ఎన్నికల్లో డబ్బు పంపిణీ కనీసం రూ.1000 గా ఉందని.. గరిష్టం ప్రస్తుతానికి రూ.5000 కు చేరిందని అంటున్నారు. దీంతో... ఏపీలో అన్ని విషయాల్లోనూ టఫ్ ఫైట్ నెలకొందని తెలుస్తుంది. అవును... ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికల సందడి చివరి అంకానికి చేరుకుంది. శనివారం మైకులు మూగబోవడం.. ఆదివారం నేతల మౌనవ్రతం అనంతరం.. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాబోతుంది. ఈ సమయంలో ఓటర్లకు డబ్బులు పంపిణీ ప్రక్రియ కూడా చివరి దశకు చేరిందని అంటున్నారు. వాస్తవానికి గతంలో పోలింగ్ కు ముందు రోజు రాత్రి డబ్బుల పంపిణీ చేపట్టేవారని చెబుతుంటారు. అయితే ఈసారి ఆ విషయంలోనూ ట్రెండ్ మార్చారు నేతలు! ఇందులో భాగంగా... పోలింగ్ కు నాలుగు రోజుల ముందే పంపిణీ ప్రారంభమైందని తెలుస్తుంది. ఇక ఈ పంపిణీ విషయంలో కూడా నేతల మధ్య అవగాహన ఉందని.. కొన్ని నియోజకవర్గాల్లో ఇద్దరు నేతలూ ఒక మాట అనుకుని.. ఇద్దరూ సమానంగా డబ్బులు పంచి.. నిర్ణయాన్ని ప్రజలకు వదిలేస్తున్నారని అంటున్నారు.



ఇలా ఇద్దరు నేతలూ ఒక మాట అనుకుని.. ఒక్కొక్కరూ వెయ్యి నుంచి పదిహేను వందల మేరకు డబ్బులు పంచుతున్నారని ప్రచారం జరుగుతుంది. మరోపక్క కొన్ని నియోజకవర్గాల్లో విపక్షాల కంటే అధికార పార్టీ నేతలు ఒక 'నోటు' ఎక్కువగానే పంచుతున్నారనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఉదాహరణకు జనసేనకు అత్యంత ప్రతిష్టాత్మకమైన రాజోలు నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి రూ.1000 పంచుతుంటే.. వైసీపీ అభ్యర్థి రూ.1500 వరకూ పంచుతున్నారనే ప్రచారం జరుగుతుంది. కోనసీమ జిల్లాలోని ఆల్ మోస్ట్ అన్ని నియోజకవర్గాల్లోనూ దాదాపుగా ఇదే ట్రెండ్ కొనసాగుతుందని చెబుతున్నారు. ఇదే సమయంలో రాజమండ్రి రూరల్ లో వైసీపీ ఇప్పటికే రూ.1500 పంచిపెట్టగా.. టీడీపీ రూ.1000 పంచిపెడుతుందని ప్రచారం జరుగుతుంది. ఇదే క్రమంలో రాజమండ్రి సిటీ విషయానికొస్తే... అక్కడ ఓ 'రెండు నోట్లు' ఎక్కువగానే పంచుతున్నారని అంటున్నారు. ఇందులో భాగంగా... రాజమండ్రి సిటీలో వైసీపీ రూ.2500 రూపాయలు పంచుతుంటే.. టీడీపీ అభ్యర్థి రూ.2000 ఇస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. దీంతో.. సిటీ ఓట్లు కాస్ట్లీ గురూ అనే కామెంట్లు వినిపిస్తున్నాయి! ఇక రాజానగరం విషయానికొస్తే... అక్కడ వైసీపీ ఇప్పటికే రూ.2000 పంచిపెట్టగా.. జనసేన అభ్యర్థి ఇంకా చేయి విదల్చడం లేదనే ప్రచారం తెరపైకి వచ్చింది! ఇక ఈ ఎన్నికల్లో అత్యంత కీలకమైన నియోజకవర్గాల్లో.. పరిస్థితి డూ ఆర్ డై అనేలా ఉన్న స్థానాల్లో.. ఓటుకు రూ.3000 నుంచి రూ.5000 వరకూ ఇస్తున్నారనే చర్చ ఇప్పుడు వైరల్ గా మారింది. వీటికి చీరలు, వెండి కుంకుమ బరిణెలు మొదలైనవి అదనం అనే కామెంట్లూ వినిపిస్తుండటం గమనార్హం. ఏది ఏమైనా... ఈ ఎన్నికల్లో నోట్ల ప్రవాహం పీక్స్ కి చేరిందని అంటున్నారు పరిశీలకులు.. అక్కడక్కడ పట్టుబడుతున్న నగదు అందుకు చిన్న ఉదాహరణ అని చెబుతున్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన నల్లమిల్లి సతీష్ రెడ్డి...



రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: మండలం, పసలపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నల్లమిల్లి సతీష్ రెడ్డి శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో వైసీపీ ని వీడి టీడీపీ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే టీడీపీ కండువాను కపి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో వున్న అసమ్మతితో పాటు, జగన్ పాలన విధానం నచ్చక పోవడంతో ఆయన టీడీపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి వెంకటరెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, బొడబళ్ళ అప్పలస్వామి, సత్తి వెంకటకృష్ణారెడ్డి, కొవ్వూరి సత్తిరెడ్డి, కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, బుంగ పెద్ద, తదితర్లు పాల్గొన్నారు.

## ఇంటింటి మేలుకు మళ్లీ వైసీపీనే గెలిపించండి..

(మొదటిపేజీ తరువాయి)

ఆమెను రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని చేస్తానని సిఎం హామీ ఇచ్చారు.

**చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం ఇదే ...**

"చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం ఇదే. చంద్రబాబును నమ్మడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమే నయం. ఎప్పటికీ సాధ్యం కాని హామీలతో ప్రతిపక్ష పార్టీ నేత చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారని.. పొరపాటున బాబుకు ఓటు వేస్తే ప్రజలు మోసపోయినట్టేనని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు విడుదల చేసిన తన పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఆయన చెత్తబుట్ట దాఖలు చేసాడు. చిన్న జలుబు చేస్తే దత్తపుత్రుడు పిఠాపురం నుంచి హైదరాబాద్ పారిపోయాడని విమర్శించారు. మహిళలు దత్త పుత్రుడును నమ్మే పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. ఐదేళ్లకి ఒకసారి కార్లు మార్చినట్లు భార్యలుమను మారుస్తాడు.. ఈయన ఎమ్మెల్యే అయితే మహిళలు కలిసే పరిస్థితి ఉంటుందా? అని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గాజువాక, భీమవరం అయిపోయింది.. ఇప్పుడు పిఠాపురం అని పవన్ కళ్యాణ్ ని సీఎం. జగన్ మోహన్ రెడ్డిఎద్దేవా చేశారు. పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దత్తపుత్రుడికి ఓటు వేయకండి. కూటమికి ఓటేస్తే పథకాలు అన్నిటింకీ ముగింపేనని జోస్యం చెప్పారు.

**ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా...**

మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మమేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించాం. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిలో 99 శాతం హామీలను అమలు చేశాం. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించాం. మన మేనిఫెస్టోను నేరుగా ఇళ్లకే పంపి ఆశీస్సులు తీసుకున్నాం. మేనిఫెస్టోకు, విశ్వసనీయతకు అర్థం చెప్పింది మీ బిడ్డే" అని సీఎం చెప్పారు. 2 లక్షల 70 వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జమ చేసింది. రాబోయే ఐదేళ్ల ఇంటింటి అభివృద్ధి, పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు ఇవి. ఐదేళ్లు లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందించాం. ఇంటి వద్దకే పెన్షన్, పౌరసేవలు, పథకాలు ఇస్తున్నాం. గతంలో ఎన్నికల తర్వాత మేనిఫెస్టోను కూటమి నేతలు చెత్తబుట్టలో వేశారు" సీఎం జగన్ మండిపడ్డారు. గతంలో ఎప్పుడైనా ఈ పథకాలను చూశారా. అక్కాచెల్లెమ్మల పేరుపై 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. రైతులకు పగటి పూటే 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతన్నకు తోడుగా ఉన్నాం. డ్రైవర్ అన్నదమ్ములకు వాహనమిత్ర, నేతన్నలకు నేతన్న నేస్తం. జగనన్న తోడు, చేదోడుతో చిరు వ్యాపారులకు తోడుగా నిలిచాం" అని సీఎం పేర్కొన్నారు. మేనిఫెస్టోకు, విశ్వసనీయతకు అర్థం చెప్పింది మీ బిడ్డే. స్వయం ఉపాధికి గతంలో ఈ పథకాలు ఉన్నాయా?. 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఇదే దత్తపుత్రుడు మంగళగిరి వెళ్లి భూములు కొన్నాడు. బాలకృష్ణ మొన్ననే విశాఖలో రిషికొండలో భూమలు కొన్నాడు. మీ ఇద్దరినీ అడుగుతున్నా.. మీకు ఒరిజినల్ డీడ్స్ ఇచ్చారా? జిరాక్స్ ఇచ్చారా?. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 9 లక్షల మందికి ఒరిజినల్ డీడ్స్ ఇచ్చాం" అని సీఎం జగన్ వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలూ పాల్గొన్నారు.

## మహనీయుడు వైఎస్ఆర్ స్ఫూర్తితోనే జోడోయాత్ర ప్రారంభించా..

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవచ్చని వైఎస్సార్ తనతో చెప్పారని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్రానికే కాదు.. దేశానకీ వైఎస్సార్ మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం, పేదల కోసం వైఎస్సార్ రాజకీయం చేశారని అన్నారు. ఇప్పుడు ఆ రాజకీయం ఆంధ్రప్రదేశ్‌లో లేదని, ఏపీని బీజేపీ బీ టీమ్ నడిపిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని రాహుల్ అభివర్ణించారు. రాజశేఖర్ రెడ్డి సిద్ధాంతం కాంగ్రెస్ సిద్ధాంతమని ఆయన ఎప్పుడు బీజేపీకి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. కానీ ఆయన వారసుడు సీఎం జగన్ మాత్రం బీజేపీని ప్రశ్నించడం లేదని.. ఎందుకంటే ఆయనపై అవినీతి కేసులు ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్ గాంధీ సంచలన హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం, కడప స్టీల్ ప్లాంట్ నిర్మిస్తామని మాటిచ్చారు.

## నేటితో ముగిసిన ప్రచారం..

### పార్టీలు, అభ్యర్థులకు ఈసీ కీలక సూచనలు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ఆదేశాలు జారీచేశారు. ఇవాళ సాయంత్రం 6 గంటల నుండి పోల్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ అమల్లోకి రానుంది. ఈ సమయంలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుందని.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరూ ఉల్లంఘించకూడదన్నారు. చట్టవిరుద్ధమైన సమావేశాలపై నిషేధం 48 గంటల వ్యవధిలో బహిరంగ సభలను నిర్వహించడంపై సెక్షన్ 144 కింద నిషేదిస్తూ ఆదేశాలు జారీ చేయబడతాయన్నారు. పోల్ ముగిసే 48 గంటల ముందు లౌడ్ స్పీకర్లను అనుమతించకూడదన్నారు. ఎన్నికల్లో ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ఉండేందుకై ఆయుధాలు, మందుగుండు సామగ్రి అక్రమ రవాణాను నిరోధించడానికి పోలింగ్‌కు ముందు నుండి రాష్ట్రంలోను, అంతర్ రాష్ట్రాల నుండి వచ్చే లారీలు, వాణిజ్య వాహనాల కదలికలపై గట్టి నిఘా ఉంచడం జరిగిందన్నారు. పొరుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో ఓటు ఉన్న ఓటర్లు అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

**రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ఈసీ కీలక సూచనలు**

నియోజకవర్గం వెలుపల నుండి ప్రచారం నిమిత్తం తీసుకువచ్చిన ఓటర్లు కాని రాజకీయ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, క్యాంపెయినర్లు అందరూ ప్రచార సమయం ముగిసిన వెంటనే నియోజకవర్గం నుండి వెళ్లిపోవాలని సూచించారు. రాజకీయ పార్టీల రాష్ట్ర ఇన్చార్జిగా ఉన్న ఆఫీస్ బేరర్లు రాష్ట్ర ప్రధాన కార్యాలయంగా ప్రకటించబడిన ప్రదేశంలో మాత్రమే ఉండాలని, తమ పార్టీ కార్యాలయాన్ని దాటి బయటకు వెళ్లకూడదన్నారు. 48 గంటల వ్యవధిలో ఓటర్లు కాని ఇతర వ్యక్తులు స్థానిక లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు మొదలైన వాటిలో లేరని నిర్ధారించుకోవాలన్నారు. ఆలయ ప్రాంతాల్లోని యాత్రికులకు, పర్యాటక ప్రాంతాల్లోని టూరిస్టులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక అధికారులకు మీనా సూచించారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ నుండి లేదా పొరుగున ఉన్న పోలింగ్ స్టేషన్?కు చెందిన వ్యక్తి అయి ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేకుంటే అదే అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఓటరు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఒక పోలింగ్ ఏజెంట్‌ను, ఇద్దరు రిలీప్ ఏజెంట్‌లను నియమించుకోవచ్చని, అయితే %బూా% లోపల ఒకేసారి ఒక ఏజెంట్ మాత్రమే ఉండాలన్నారు.

## సొంతూర్లకు ఓటర్లు.. ప్రత్యేక బస్సులు నడపండి..

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నారు. ఈ దృష్టికి రావడంతో ఆర్టీసీ ఎండీ తిరుమలరావుకు టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. పోలింగ్‌కు వచ్చే వారి కోసం అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. ఆర్టీసీ బస్సులు పెంచడం వల్ల భారీగా ఓటింగ్ శాతం పెరుగుతుందని చెప్పారు. ఓటు వేసేందుకు తెలంగాణ నుంచి ఏపీ ఓటర్లు భారీగా వచ్చే అవకాశం ఉందని, ఈ సమయంలో ఆర్టీసీ ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ, బస్టాండులో రద్దీ కనిపిస్తోందని, అవసరమైనన్ని బస్సులు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల తరబడి ఎదురుచూస్తున్నారని, మూడు రోజులు పాటు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఎండీని లేఖలో చంద్రబాబు కోరారు.

## షర్మిలను గెలిపించండి..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. "కడప ప్రజలకు నా విన్నపం. వైఎస్సార్‌ను అభిమానించే, ప్రేమించే వారికి నా హృదయ పూర్వక నమస్కారాలు. వైఎస్సార్ బిడ్డ షర్మిలమ్మ ఎంపీగా పోటీ చేస్తోంది. కడప జిల్లా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి. ఆమెను గెలిపించి పార్లమెంటుకు పంపాలని మిమ్మల్ని ప్రార్థిస్తున్నా" అని విజ్ఞప్తి చేశారు. మరి కొన్ని గంటల్లో పోలింగ్ జరగనుండగా విజయమ్మ ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆమె ఈమేరకు వీడియో సందేశం విడుదల చేశారు.

## చంద్రబాబు కుటుంబం నుంచి ఐదుగురు పోటీ

(మొదటిపేజీ తరువాయి)

హామీల్లో ఒరిజినాలిటీ లేదని... తమ పథకాలను కాపీ కొడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండా చంద్రబాబు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పేదలకు పథకాలు అందకుండా చేసి రాక్షసానందం పొందుతున్నారని చెప్పారు. తమది కుటుంబ పాలన అంటున్నారని... చంద్రబాబు కుటుంబం నుంచి ఐదుగురు పోటీ చేస్తున్నారని బొత్స అన్నారు. సీఎం జగన్ ను విమర్శించేంత స్థాయి నారా లోకేశ్ కు లేదని.. అడ్డ దారిలో పదవులు పొందిన వ్యక్తి నారా లోకేశ్ అని ఎద్దేవా చేశారు. సీఎం గురించి ఒక శుంఠ నోటికొచ్చినట్టు మాట్లాడినప్పుడు... తాను ప్రధాని గురించి మాట్లాడితే తప్పేముందని ప్రశ్నించారు. సర్వేలను తాను నమ్మనని చెప్పారు. తమ అధినేత జగన్ టార్గెట్ 175కి 175 అని అన్నారు. తాను గెలిస్తే చాలని పవన్ కల్యాణ్ అనుకుంటున్నారని చెప్పారు.

## మేమున్నాం అంటూ భరోసా కల్పించి మేనిఫెస్టో చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
ఈరోజు అమలాపురం పట్టణంలో గోకుల సెంటర్ సూర్య నగర్ శ్రీరాంపురం మిగతా అన్ని వీధుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం విస్తృతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అయితాబత్తుల సుభాషిణీ, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటర్లను కలుసుకొని మేమున్నామని భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో క్షుణ్ణంగా వివరిస్తూ అస్తం గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహబూబ్ షకిలా, సీనియర్ నాయకులు అర్లపల్లి ముత్యం, కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీలో చేరిన వైసీపీ నేత మేడిద రమేష్.



**అమలాపురం.విశ్వంవాయిస్ న్యూస్**
ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసీపీ పార్టీ నుండి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మేడిద రమేష్ టీడీపీ లో జాయిన్ అయ్యారు.అమలాపురం కూటమి (టీడీపీ) అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు సమక్షంలో ఆయనకు టీడీపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, టీడీపీ నాయకులు అల్లాడ వెంకటస్వామి నాయుడు, కుప్పాల సత్తిబాబు,బొర్రా ఈశ్వరరావు, నల్లా స్వామి,తోలేటి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలో చేరిన విప్పర్తి శ్రీనివాస్ విప్పర్తి రాంబాబు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ సాకుర్రు గ్రామానికి చెందిన విప్పర్తి శ్రీనివాస్,విప్పర్తి రాంబాబు, ఈరోజు అమలాపురం అసెంబ్లీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పినిపే విశ్వరూప్ సమక్షంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు

## అంబేద్కర్ రాజ్యాంగమే మా పార్టీ అజెండా- ఇసుకభట్ల.

**- బెదిరింపులకు భయపడే వాళ్ళం కాదు- ఎల్లమిల్లి.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ అజెండా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన "రాజ్యాంగం" అన్ని వర్గాల ప్రజలకు వర్తింపజేయడమేనని పార్టీ సీనియర్ నాయకులు ఇసుకబట్ల రాంబాబు రాజమహేంద్రవరం బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి పడమటి గణేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన గాడాల పొన్నాలమ్మ గుడి వద్ద పాత్రికేయులతో మాట్లాడుతూ రాజమహేంద్రవరం పార్లమెంటరీ పరిధిలో ఉన్న ఏడు నియోజక వర్గాల్లోనూ బీఎస్పీ శాసనసభకు, రాజమహేంద్రవరం పార్లమెంటుకు పోటీ చేస్తుందన్నారు. ఏడు నియోజకవర్గాల్లోనూ యువతకు అవకాశం కల్పిస్తూ, అధికార పార్టీకి దీటుగా ప్రచారం పెద్ద ఎత్తున చేస్తున్నామన్నారు. మనదేశంలో సహజ వనరులతో పాటు సాగుభూమి అధికంగా ఉందని దానిని ఎస్సీ, ఎస్టి,బిసి మైనార్టీలకు అందజేసి కులాలు మతాలు తారతమ్యం లేకుండా భిన్నత్వంలో ఏకత్వంగా ముందుకు సాగాలన్నారు. దేశంలో భాజపా, కాంగ్రెస్ పార్టీలు అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ పెత్తనదారులకు కొమ్ము కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు పార్టీలను అధికారంలోకి రాకుండా ప్రజలు నిలువరించాలన్నారు. రాజానగరం నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి ఎమ్మెల్యే ఎల్లమిల్లి రవికుమార్ మాట్లాడుతూ తనను ఎన్నికల నుండి విత్డ్రా చేసుకోమని అధికార పార్టీ అన్ని విధాల బెదిరించిందన్నారు. అధికార పార్టీ తాటాకు చప్పులకు భయపడేది లేదని, నియోజకవర్గంలో ముమ్మర ప్రచారం సాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఇసుకబట్ల రాంబాబు, కోణాల లాజర్, పడమటి సురేఖ, నక్కా వెంకటరత్నం, జుత్తుక రాజేష్, గ్రంధి శ్రీను, బో ల్లం సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## నా భర్త చలమలశెట్టి సునీల్
# విజయానికి సహకరించండి

### కాకినాడ వైకాపా ఎంపీ అభ్యర్థి భార్య హిమబిందు విజ్ఞప్తి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**
2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్లమెంటరీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ విజయానికి కృషి చేయాలని సునీల్ భార్య హిమబిందు కోరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో మాజీ శాసనసభ్యులు పర్వత బాపనమ్మను మర్యాద పూర్వకంగా హిమబిందు శుక్రవారం సాయంత్రం కలిసారు. బాపనమ్మ స్వగృహానికి విచ్చేసిన సునీల్ భార్య హిమబిందుకు శంఖవరం మండలాధీశుడు పర్వత రాజబాబు సతీమణి, లయన్స్ క్లబ్ ప్రాంతీయ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్వత జానకీదేవి, మరికొంత మంది పర్వత మహిళలు పుష్పగుచ్ఛాన్ని బహుకరించి సాదర స్వాగతం పలికారు. మాజీ శాసన సభ్యురాలు పర్వత బాపనమ్మని కలిసి ఆమె యోగ క్షేమాలను తెలుసుకొని, కుటుంబ సభ్యులు అందరితో కాసేపు హిమబిందు ముచ్చటించారు. కాకినాడ పార్లమెంటు స్థానం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న తన భర్త చలమలశెట్టి సునీల్ విజయానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**రాజకీయ ప్రాధాన్యం ఇదీ ...**

సరిగ్గా ఎన్నికల వేళ మాత్రమే సునీల్ సతీమణి హిమబిందు పర్వత కుటుంబాల మహిళలను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది 2024 ప్రారంభం కావడానికి ముందే రాజకీయంగా రెండు ముక్కలైపోయిన పర్వత కుటుంబాల్లో ఒక వర్గానికి ప్రత్తిపాడు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, మరో వర్గానికి అదే అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి శంఖవరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత రాజబాబు వేర్వేరుగా రాజకీయ ప్రతినిధులుగా కొనసాగుతూ ఉన్నారు. పర్వత ప్రసాద్ వర్గంలో ఒక్క ప్రసాద్ మినహా దాదాపు అందరూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ గూటికి చేరిపోయారు. రాజబాబు వర్గంలోని వారంతా మాత్రమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో యధావిధిగా కొనసాగుతూ ఉన్నారు. ఎంపీపీ పర్వత రాజబాబు, ఆయన సతీమణి జానకీదేవి, ఈ దంపతుల ఏకైక కుమారుడు వివేక్ కలసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు విజయాన్ని కాంక్షిస్తూ నిరంతరం శ్రమిస్తూ మండల పరిధిలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. రాజబాబు, జానకీదేవి ఈ 2024 ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ నుంచి ప్రత్తిపాడు ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. పార్టీ నిర్ణయాన్ని శిరోధార్యంగా భావించి పార్టీ విజయానికి కృషి చేస్తున్నారు. వీరి బహిరంగ రాజకీయ కార్యకలాపాలకు పర్వత బాపనమ్మ స్వగృహం మాత్రమే ఏకైక రాజకీయ వేదిక. ఈ ఇల్లు బాపనమ్మ భర్త, మాజీ ఎమ్మెల్యే పర్వత సుబ్బారావు కాలం నుంచి రాజకీయ కార్యకలాపాల కార్యశాలగా ఉపకరించడం ఓ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ గొడుగు నీడలోని పర్వత కుటుంబీకుల మహిళలను అందరినీ బాపనమ్మ స్వగృహంలో సునీల్ భార్య హిమబిందు మర్యాద పూర్వకంగా కలిశారు. తన భర్త విజయానికి వారి సంపూర్ణ మద్దతును కోరారు. అంతే కాకుండా సునీల్ కు, వరుపుల సుబ్బారావుకూ ప్రముఖ ప్రచారకర్తలుగా ఉన్న రాజబాబు, జానకీదేవి, వివేక్ లను అభినందించడం తోపాటు వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముందు కూడా ఈ బంధం ఇలాగే సుహృద్భావ వాతావరణంలో కొనసాగాలని హిమబిందు ఆకాంక్షించారు. ఈ సందర్భంలో సునీల్ రాజకీయ కార్యకలాపాల మధ్యవర్తి, శంఖవరంనకు చెందిన పర్వత మోహన్, ఆయన సతీమణి, యువ నాయకుడు పర్వత వివేక్, పర్వత సీతారత్నం, సునీల్ సోదరుడు అనిల్, సుజాత, సరిత, పర్వత సులోచన తదితరులు ఉన్నారు.

## ఎన్‌డిఏ కూటమి అభ్యర్థుల విజయానికి ఓటేయండి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
13 న జరుగుతున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్.డి.ఏ. కూటమి నుంచి పోటీచేసి రాష్ట్ర అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో ముఖాముఖీగా పోటీడుతున్న తెలుగుదేశం, జనసేన పార్టీల అభ్యర్థుల విజయానికి ఓటేయండని శంఖవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్ ఎన్నికల ప్రచార బృందం విజ్ఞప్తి చేసింది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ఉప ప్రణాళిక ప్రాంత వేళంగి, ఆవెల్తి గిరిజన గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన, తెలుగుదేశం ఎన్నికల ప్రచార కరపత్రాలను, ఎన్.డి.ఏ. ఉమ్మడి మేనిఫెస్టోను ఓటర్లకు, ప్రజలకు పంచారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి కాకినాడ ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నుంచి ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా వరుపుల సత్యప్రభ అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో తలపడుతున్నారని తెలిపి, ఉదయ్ భాస్కర్ కు గాజు గ్లాసు గుర్తు, సత్యప్రభకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి వీరిని అత్యధిక ఆధిక్యతతో విజయాన్ని చేకూర్చమని బృందం ప్రచార కర్తలు కోరారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి సహకరించి అత్యధిక మెజార్టీ అందించవలసిన బాధ్యత మనందరి పైన ఉందని కూటమి విజయంతోనే ప్రజలకు లబ్ధి చేకూరుతుందని జనసేన పార్టీ మండల కార్యదర్శి గాబు సుభాష్ తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసమే కూటమి ఏర్పడిందని, ఈ కూటమి ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని సుభాష్ తెలిపారు. మూడు పార్టీలు సంయుక్తంగా రూపొందించిన మేనిఫెస్టో ప్రజలు అందరినీ ఆకర్షిస్తోంది అన్నారు. కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో శంఖవరం మండల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బచ్చల గంగ, జనసేన శంఖవరం మండల ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి, తుమ్మల సత్యంద్ర, గుండుబిల్లి ప్రసాద్, వీరబాబు, పోసిన శ్రీను, కీర్తి కుమార్, తలపంటి సలాది విష్ణు, సాయి, గఫూర్, కృష్ణ, సత్యతోపాటు అధిక సంఖ్యలో జనసైనికులు, గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సీపీ భారీ ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ తగ్గలేదని రుజువు చేసిన ర్యాలీ
### ర్యాలీకి ఎదురొచ్చి హారతులు, భారీ పూలదండలతో స్వాగతం పలికిన ప్రజలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** ఎన్నికల సమరానికి గడువు కొన్ని గంటలే మిగిలి ఉండడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర పార్టీ శ్రేణులు శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజమండ్రి నగర వీధులలో ఇంత భారీ బైక్ ర్యాలీ ఏ రాజకీయ పార్టీ చేపట్టకపోవడం తో ప్రజలలో విశేష స్పందన లభించింది. ఈ ర్యాలీకి మహిళలు ఎదురొచ్చి హారతులు ఇచ్చారు. భారీ పూలదండలతో ప్రజలు స్వాగతం పలికారు. నగరం అన్ని వార్డులు ప్రజలను కలిసేలా రూపొందించిన ఈ భారీ ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల గుండా సుమారు 50 కిలోమీటర్ల మేర సాగిందని అంచనా వేశారు. ముందుగా తిలక్ రోడ్ వైఎస్ఆర్సీపీ పార్టీ ఆఫీసు నుండి రోడ్ షో ప్రారంభమై ,జె.యన్ రోడ్ మీదుగా, హ్యాపీ





స్ట్రీట్, ఎ.వి.అప్పారావు రోడ్, నారాయణ పురం రోడ్ నాగమ్మ టెంపుల్, ఆర్టీవో ఆఫీసు, సిటీఆర్ఐ రోడ్, క్వారీ సెంటర్ కు చేరుకుంది. అక్కడి నుంచి క్వారీ మార్కెట్ జంక్షన్ మీదుగా క్వారీ కోరుకొండ రోడ్లోకి వచ్చి బ్రదర్ అండ్ చర్చి మీదుగా పేపర్ మిల్ జంక్షన్కు చేరుకుంది. అక్కడినుంచి సీతంపేట రామాలయం రోడ్డు మీదుగా గోకారం బస్టాండ్ చేరుకుని అక్కడినుంచి దేవి చౌక్ నుంచి ఆజాద్ జండా పంజారోడ్డు జండా పంజా రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు మీదుగా సాగింది. శ్యామల సెంటర్ నుంచి స్టేడియం రోడ్ లోకి వచ్చి అక్కడ నుంచి కాంప్లెక్స్ రోడ్డు మలుపు తిరుగుతుండగా నిబంధనలు మేరకు సమయం గడు దాటిపోవడంతో ర్యాలీ అక్కడి నుంచి ముగిసింది. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు, యువకులు భారీగా పాల్గొన్నారు. ఈ ర్యాలీని విజయోత్సవ ర్యాలీని తలపించేలా పార్టీ శ్రేణులు విజయవంతం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సతీమణి వైఎస్ఆర్సిపి లీగల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కానుబోయిన సాగర్,మహిళా నాయకులు,నగర పార్టీ అధ్యక్షులు అడపా శ్రీహరి, క్లస్టర్ ప్రెసిడెంట్ అజ్జరపు వాసు, లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ తగరం సురేష్ బాబు,ఎన్వి శ్రీనివాస్, నక్కా శ్రీ నగేష్, మార్గాని సురేష్, మార్గాని చంటిబాబు,పీతా రామకృష్ణ,ఉల్లూరి రాజు,బర్రె కొండబాబు తదితరులు ర్యాలీని అనుసరిస్తూ నిర్వహించారు.

## కొవ్వూరులో కాంగ్రెస్ అభ్యర్థి అరిగెల అరుణకుమారి గెలుపు దిశగా ప్రచారం

**కొవ్వూరు,విశ్వం వాయిస్ దినపత్రిక:**
కొవ్వూరు టౌన్ అచ్చాయమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణ కుమారి ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఋణమాఫీ 2లక్షలు, ప్రతి రౌతు కి గిట్టుబాటు ధర కల్పించుట ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా రోజు కులీ 400 రూపాయలు చేస్తాము.ప్రతి ఇంటి నిర్మాణంకి 5లక్షలు ఇస్తాము,ఎల్ కే జి నుండి పీజీ వరకు ఉచితంగా చదువు చెప్పిస్తాం,కుటుంబంలో అర్హత ఉన్న ఇద్దరకు 4వేలు వృద్ధప్య పింఛన్ ఇస్తాము, వికలాంగుల పింఛను 6 వేలు ఇస్తాము అని ఎన్నికలు ప్రచారం చేశారు.హ్యూమన్ రైట్ ఛైర్మన్ పట్నాల శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ కొంబత్తుల రమణ మూర్తి,కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్ గంధం బాబ్జీ,చాగల్లు ప్రెసిడెంట్ బోనిగే రాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి ప్రభాకచౌదరి ,కొవ్వూరు నుండి సి ఐ టి యు నాయకురాలు ఇందిరా ప్రియదర్శిని,పి సి సి డెలిగేట్ గెడ్డం సాయిబాబా,ఎస్ సి సెల్ నాయకులు గుమ్మాపు జాన్,అందె వెంకట నాగభూషణం,బి సి సెల్ నాయకులు మీసాల సత్యనారాయణ, జిల్లా సెక్రటరీ కొయ్య వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## నిస్వార్థ ప్రజా సేవకు అవకాశం ఇవ్వండి- బత్తుల

**ఆడబిడ్డగా ఆదరించండి గాజు గ్లాస్, కలువపువ్వుకి ఓటెయ్యండి.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గ ప్రజలు ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో శాసనసభకు సీరియల్ నెంబర్ 5 బత్తుల బలరామకృష్ణ ఫోటో చూసి గాజు గ్లాస్ పై తమ అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలుపొందించి నిస్వార్థ ప్రజా సేవకు అవకాశం ఇవ్వాలని రాజానగరం నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణదంపతులు నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు. శనివారం ఆయన కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ సామాన్య వ్యక్తి అయిన తనకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, భారతీయ జనతా పార్టీ, రాజానగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా అవకాశం కల్పించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రెండేళ్లుగా నియోజకవర్గ ప్రజలతో మమేకమై, ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నామని వాటి పరిష్కారానికి తగిన కార్యాచరణ చేపట్టమన్నారు. నియోజకవర్గంలో యువతకు ఉపాధి, రైతులకు రెండు పంటలకు సాగునీటితో పాటు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తామన్నారు. మహిళలకు రక్షణతో కూడిన ఉపాధి కల్పించడంతోపాటు గంజాయి, బ్లేడ్ బ్యాచి, భూ కబ్జా, బెట్టింగ్ల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వెంకటలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనను తమ కుటుంబ ఆడబిడ్డగా భావించి తన భర్త విజయానికి గాజు గ్లాస్ పై ఒక ఓటు, రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థిగా పురందేశ్వరికి కలువపువ్వు గుర్తు పై మరో ఓటు వేసి ఆదరించాలన్నారు. శాసనసభ్యులుగా ఎన్నిక అయితే భార్యాభర్తలు ఇరువురం ప్రజాసేవకు అంకితమై ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఫోన్ చేసిన వెంటనే తమకు అందుబాటులో ఉంటామన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఆదరించిన నియోజకవర్గం ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు

## కొవ్వూరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణకుమారి గెలుపు దిశగా ప్రచారం

**కొవ్వూరు,విశ్వం వాయిస్ దినపత్రిక:**



కొవ్వూరు టౌన్ అచ్చాయమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణ కుమారి ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఋణమాఫీ 2లక్షలు, ప్రతి రౌతు కి గిట్టుబాటు ధర కల్పించుట ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా రోజు కులీ 400 రూపాయలు చేస్తాము.ప్రతి ఇంటి నిర్మాణంకి 5లక్షలు ఇస్తాము,ఎల్ కే జి నుండి పీజీ వరకు ఉచితంగా చదువు చెప్పిస్తాం,కుటుంబంలో అర్హత ఉన్న ఇద్దరకు 4వేలు వృద్ధప్య పింఛన్ ఇస్తాము, వికలాంగుల పింఛను 6 వేలు ఇస్తాము అని ఎన్నికలు ప్రచారం చేశారు.హ్యూమన్ రైట్ ఛైర్మన్ పట్నాల శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ కొంబత్తుల రమణ మూర్తి,కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్ గంధం బాబ్జీ,చాగల్లు ప్రెసిడెంట్ బోనిగే రాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి ప్రభాకచౌదరి ,కొవ్వూరు నుండి సి ఐ టి యు నాయకురాలు ఇందిరా ప్రియదర్శిని,పి సి సి డెలిగేట్ గెడ్డం సాయిబాబా,ఎస్ సి సెల్ నాయకులు గుమ్మాపు జాన్,అందె వెంకట నాగభూషణం,బి సి సెల్ నాయకులు మీసాల సత్యనారాయణ, జిల్లా సెక్రటరీ కొయ్య వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యాళ్ళ దొరబాబు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
విశాఖ నార్త్ ఎన్ డి ఎ అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు ప్రచారంలో పాయకరావుపేట ఎన్ డి ఎ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ప్రచారంలో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎన్ డి ఎ అభ్యర్థి నడుకుదుటి ఈశ్వరరావు ప్రచారంలో మరియు అనకాపల్లి పార్లమెంట్ ఎన్ డి ఎ అభ్యర్థి సీఎం రమేష్ ప్రచారంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు మేకల చంటి పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం / మే / 12 / 2024

www.viswam voice.com




## మూగవోయిన మైకులు...
## ఎక్కడికక్కడ మూతపడ్డ మద్యం దుకాణాలు
## ఎన్నికల సిబ్బంది రోజువారీ భత్యం విడుదల

oo

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**

2024 సార్వత్రిక ఎన్నికల సమరంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా హోరా హోరీగా సాగుతున్న ఎన్నికల ప్రచారానికి శనివారంతో తెర పడింది. రాష్ట్రంలో 160 నియోజకవర్గాల్లో 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ప్రచార పర్వం ముగుస్తుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇదివరకే తెలిపిన విషయం తెలిసిందే. పాలకొండ, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటలకు, అరకు వ్యాలీ, పాడేరు, రంపచోడవరం, నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే ప్రచారం ఆపేయాలని ఆదేశించారు. 11 న సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి నిశ్శబ్ద కాలం (సైలెన్స్ పీరియడ్) అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ ను ఎవరూ ఉల్లంఘించ కూడదని, నిషేధ సమయాల్లో లౌడ్ స్పీకర్లను అనుమతించ కూడదని, బహిరంగ సభలు, చట్టవిరుద్ధమైన సమావేశాలను నిషేధిస్తూ ఆదేశాలు జారీయైన నేపథ్యంలో ఆ సమయం తర్వాత ప్రచారానికి తెరపడింది. రాష్ట్రంలో ప్రచారంతో పాటు మద్యం విక్రయాలకూ కూడా సాయంత్రం 5 గంటల సమయానికి బంద్ చేశారు. 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అన్ని జిల్లాల ఎన్నికల యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం చివరి 72 గంటల్లో, పోలింగ్ రోజున చేయాల్సిన ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. హింసకు, రీపోలింగుకూ తావులేకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యూహాత్మక చర్యలను చేపట్టారు. ఆయా నియోజకవర్గాల వెలుపల నుంచి ప్రచారం నిమిత్తం వచ్చిన వారంతా ప్రచార సమయం ముగిసిన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేయడంతో వారు క్రమంగా స్వస్థలాలకు జారుకుంటున్నారు. రాజకీయ పార్టీల రాష్ట్ర ఇన్చార్జిలుగా ఉన్న ఆఫీస్ బేరర్లు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంగా ప్రకటించిన ప్రదేశంలో మాత్రమే ఉండాలని, తమ పార్టీ కార్యాలయాన్ని దాటి బయటకు వెళ్లకూడదని ఆదేశాలు ఉన్న నేపథ్యంలో పార్టీలు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయం ముగిసే 48 గంటల వ్యవధిలో రాజకీయ స్వభావ బల్క్ ఎస్.ఎం.ఎస్ లను పంపడం నిషేధం అమలులో ఉండటంతో అవి ఆగిపోయాయి. ఒకవేళ ఇంకా రాజకీయ పార్టీలు ఎన్నికల కార్యకర్తల ద్వారా అలాంటి సందేశం ఏ ఓటరుకైనా అందితే, విచారణ కోసం సదరు మొబైల్ నంబరును, ఆ సందేశాన్ని పోలీసులకు పంపి ఫిర్యాదు చేయొచ్చు. 48 గంటల వ్యవధిలో పోలింగ్ ప్రాంతంలో సినిమా, టెలివిజన్ లేదా ఇతర ఉపకరణాల ద్వారా ఎలాంటి ఎన్నికల అంశాలను ప్రదర్శించ కూడదని ఆదేశాలు ఉన్నందున అటువంటి ఉల్లంఘనలు ఏవీ జరగడంలేదు.

# నేటితో ఎన్నికల ప్రచారానికి తెర...





**ఎన్నికల సిబ్బంది ఆహార పదార్థాలు ఇవే ....**

పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించడంలో సహకరించేందుకు సంబంధిత పోలింగ్ స్టేషన్ల వద్ద అందుబాటులో ఉండాలని బీఎల్ఓలకు సూచించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, పోలింగ్ సిబ్బందికి తేనీరు, తాగు నీరు, కొబ్బరి నీరు, మజ్జిగ, ఉదయం సాయంత్రం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సౌకర్యాల నిమిత్తం ఎన్నికల భత్యాలను రెండు విడతలుగా రూ. 8,000, రూ. 3,000 ల చొప్పున ఎన్నికల సంఘం నిధులను విడుదల చేయగా ఆ మొత్తం సొమ్ము వీఆర్వోల బ్యాంకు పొదుపు ఖాతాలకు జమ అయ్యింది. ప్రతీ పోలింగ్ స్టేషన్ వద్ద ఎన్నికల అధికారులకు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే ఉదయం మొదలు సాయంత్రం వరకు 8.30, 10.30, 12.30, 2.30, 4.30, 6.30 కొబ్బరి నీరు లేదా ఉప్పు లేకుండా మజ్జిగను అందివ్వాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. సమోసా, ఇడ్లీ, వడ, చపాతీ, పుల్కా, అన్నం, పులిహోర, మామిడి పప్పు కూర, టమాటా పప్పు కూర, దొండ, బెండకాయ, వంకాయ, వేపుడు కూరలు, పచ్చి అరటికాయ వేపుడు, సాంబార్, చట్నీలు, పెరుగు, స్వీటు, అప్పడం, అరటిపళ్ళు, గుడ్ డే బిస్కెట్స్ ప్యాకెట్లు, తేనీరు, కాఫీ వంటి సాత్విక ఆహార పదార్థాలకు రోజుకు మొత్తం ఉజ్జాయింపు వ్యయం రూ. 470 లు గా ఎన్నికల సంఘం నిర్ధారించింది.

**స్ట్రాంగు రూముల్లో ఓట్ల ఉపకరణాలు భద్రం....**

మరో పక్క ఓట్లు వేసే యంత్ర ఉపకరణాలను ఏప్రిల్ 15 తేదీ నుంచి ఆయా ప్రాంతాల్లోని స్ట్రాంగు రూముల్లో భద్రంగా దాచి ఉంచారు. కాకినాడ జిల్లా 36 ప్రత్తిపాడు శాసనసభా నియోజకవర్గం ఎన్నికల నిమిత్తం కేటాయించిన బ్యాలెట్ యూనిట్లు ఏ/ సిలు 272, పి/సిలు 272, కంట్రోల్ యూనిట్లు ఎ/సిలు 272, పి/సిలు 272, వివిప్యాట్లు ఎ/సి 295, పి/సిలు 295 ప్రత్తిపాడు మినర్వ ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్లోని స్ట్రాంగ్ రూములో భద్రపరచి సీల్ వేసామని శంఖవరం మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి.రేవతి "విశ్వం వాయిస్" తెలుగు జాతీయ దినపత్రిక విలేకరి జక్కల నాగసత్యనారాయణకు ఓ సందర్భంలో వెల్లడించారు. వీటికి కట్టుదిట్టమైన పోలీసు భద్రత, పహారా కొనసాగుతోంది.



## పవన్‌కు మద్దతు తెలిపిన చరణ్, సురేఖ..

**కొవ్వూరు,విశ్వం వాయిస్ దినపత్రిక:**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, తల్లి సురేఖ పిఠాపురంలో సందడి చేశారు. మొదట స్థానికంగా ఉండే కుక్కుటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న రామ్ చరణ్ ఆ తర్వాత నేరుగా బాబాయ్ పవన్ కల్యాణ్ ఇంటికి బయలు దేరారు. చెర్రీ వెంట జనసేన అభిమానులు, కార్యకర్తలు భారీగా పవన్ నివాసానికి చేరుకున్నారు.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, తల్లి సురేఖ పిఠాపురంలో సందడి చేశారు. మొదట స్థానికంగా ఉండే కుక్కుటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న రామ్ చరణ్ ఆ తర్వాత నేరుగా బాబాయ్ పవన్ కల్యాణ్ ఇంటికి బయలు దేరారు. చెర్రీ వెంట జనసేన అభిమానులు, కార్యకర్తలు భారీగా పవన్ నివాసానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ను ఆప్యాయంగా హత్తుకున్నారు రామ్ చరణ్ , సురేఖ. జనసేన అధిపతి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట నిర్మాత అల్లు అరవింద్ కూడా ఉన్నారు. అనంతరం బయటకు వచ్చి జనసేన అభిమానులు, కార్యకర్తలకు కలిసి అభివాదం చేశారు పవన్, రామ్ చరణ్. బాబాయ్, అబ్బాయ్ లను ఒకే ఫ్రేమ్‌లో చూడడంతో అభిమానులు ఉప్పొంగిపోయారు. పవన్, రామ్ చరణ్ లను చూసి జనసేన అభిమానులు కేకలు, అరుపులతో హోరెత్తించారు. ప్రస్తుతం వీరికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. పిఠాపురంలో పవన్ కల్యాణ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇప్పటికే మెగా కుటుంబ సభ్యులందరూ కోరారు. చిరంజీవి వీడియోను షేర్ చేసిన రామ్ చరణ్ 'మీ భవిష్యత్ కోసం పాటు పడే నాయకుడు పవన్ కల్యాణ్ గారిని గెలిపించండి' అని పిలుపునిచ్చారు



## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి: బెజవాడ

### తిమ్మాపురంలో జోరుగా ప్రచారం
### తీన్మార్ డప్పులతో వైసీపీ జెండాలతో ఎన్నికల ప్రచారం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** వైసీపీ పార్టీని గెలిపించాలని, అభివృద్ధిని చూసి ఓటెయ్యండంటూ తిమ్మాపురం గ్రామ సర్పంచ్, వైసీపీ సీనియర్ లీడర్, జేఎన్టీయూకే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ వైఎస్సార్ సీపీ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు చలమలశెట్టి సునీల్, కురసాల కన్నబాబులకు మద్దతుగా తిమ్మాపురంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆఖరి రోజు శనివారం గ్రామ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ తీన్మార్ డప్పులతో వైసిపి జెండాలతో తన కార్యకర్తలు గ్రామ ప్రజలతో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఊరంతా పర్యటించి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న అమలు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబునుఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో వైస్ ఎంపీపీ బందిలి విరీష సత్తిబాబు, ఎంపిటిసి ముద్దన వెంకటరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగుమళ్ల సాంబశివ, సచివాలయ కన్వీనర్ కొండపల్లి చక్రి, ఏకలవ్య యువజన సంఘ అధ్యక్షుడు గాడ సుబ్బారావు వార్డు మెంబర్లు కాళ్ళ చంటి, కొప్పిశెట్టి సత్తిబాబు, జై భీమ్ యూత్ సభ్యులు, మహిళలు యువత పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి కర్రి గోపాలకృష్ణ జోరుగా ప్రచారం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** ఇంటింటికి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకుని పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచి నిరుపేదలకు ఇల్లు పట్టాలు ఇస్తానని వారికి కావలసిన వసతులు కల్పిస్తానని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నకర్రి గోపాలకృష్ణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గమంతా రోడ్ షో నిర్వహించారు. ప్రధాన పార్టీలకు దీటుగా పూలే బాటలో పైనిద్దాం రాజ్యాధికారి దిశగా అడుగులు వేద్దాం అని అన్నారు. బీసీ" "ఎస్సీ"ఎస్టీ"ముస్లి మైనారిటిలు అన్నివర్గాలవారు మద్దతు పలకాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా (కాకినాడ రూరల్ మండలం) సర్పవరం బీసీ కాలనీ సర్పవరం( రజక పేట), సర్పవరం( యాదవపేట), సర్పవరం(గాంధీనగర్ కాలనీ), సర్పవరం (అంబేద్కర్ కాలనీ), పాత గైగెలపాడు బీసీ కాలనీ , గైగెలపాడు (అంబేద్కర్ కాలనీ) కొత్త గైగలుపాడు , గైగలు పాడు(అంబేద్కర్ కాలనీ), తిమ్మాపురం తిమ్మాపురం (గొల్లపేట), తిమ్మాపురం (అంబేద్కర్ కాలనీ) , నేమం (బీసీ కాలనీ), నేమం (మత్స్యకార ప్రాంతం), కర్రీగోపాలకృష్ణ రోడ్ షో నిర్వహించి తమ అమూల్యమైన ఓటు ముద్రను ఉంగరం గుర్తు పై వేసిఅఖండ మెజార్టీ చేకూర్చి స్వతంత్ర అభ్యర్థి గా నన్ను గెలిపించాలని కోరారు.

## 32 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైతే జగన్ ఒక్క మాట మాట్లాడలేదు: పవన్

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్**

దేశం దాటి వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకునే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 32వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైతే జగన్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కాకినాడలో నిర్వహించిన సభలో పవన్ ప్రసంగించారు. "కాకినాడకు రక్షణ కల్పించే మడ అడవులను ధ్వంసం చేస్తున్నారు. గంజాయి, మైనింగ్ మాఫియా రెచ్చిపోతోంది. అన్నింటికీ తెగించే రాజకీయాల్లోకి వచ్చా. నాకు రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. సమాజంలో మార్పు రావాలనే రాజకీయాల్లోకి వచ్చా. పార్టీలు మారే వ్యక్తులు కాదు.. స్థిరంగా ఉండే వారు మనకు కావాలి. వైకాపాకు ఓటేస్తే చేజేతులా గూండా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నట్టే. సమాజాన్ని కాపాడాలి.. ధర్మాన్ని నిలబెట్టాలి.. అదే నా విధానం. కాకినాడలో లా అండ్ ఆర్డర్ మెరుగుపడాలి. ప్రజాస్వామ్యాన్ని



పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనదే. వైకాపా ప్రభుత్వాన్ని మట్టిలో తొక్కకపోతే భవిష్యత్ లేదు. కూటమి ప్రభుత్వం రాగానే కాకినాడలో పాత విధానాలు అమలు చేస్తాం. శాంతిభద్రతలు పరిరక్షిస్తాం. పొత్తు కోసం ప్రధానిని ఒప్పించానంటే ఎంత కష్టపడి ఉంటానో ఆలోచించండి. వైకాపాది గూండాలు, అరాచక ప్రభుత్వం. మీ కోసం ఆలోచించండి. ద్వారంపూడి సంగతి నేను చూస్తా. మత్స్యకార సమాజాన్ని ద్వారంపూడి ఎలా అవహేళన చేశారో మీరు చూశారు. కూటమిదే అఖండ విజయం" అని పవన్ కల్యాణ్ అన్నారు.

# మంచి మెజార్టీతో గెలుస్తున్నాం

- టికెట్ రాదన్నారు .. వచ్చింది .. గెలుపు కూడా చూపిస్తాం
- టిడిపి, జనసేన, బిజెపి శ్రేణుల సహకారంతో ప్రచారం పూర్తి చేసాం
- కూటమి నాయకులు.. కార్యకర్తలకు కృతజ్ఞతలు
- రాజమండ్రి సిటీ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శనివారం మధ్యాహ్నం జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, అధ్యక్షులు వై శ్రీను, బీజేపీ ఇన్‌ఛార్జ్ యెనుముల రంగబాబులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో జరిగిని పరిణామాలు..సరిగ్గా ఏడాది క్రితం తన కుటుంబం పడ్డ ఇబ్బందులు..వేమగిరి వేదికగా జరిగిన మహానాడు..టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని రాజమండ్రి సెంట్రల్ జైల్లో అన్యాయంగా ఉంచిన రోజుల్లో సాగించిన ఉద్యమాలు తదితర అంశాలను ఆదిరెడ్డి శ్రీనివాస్ సవివరంగా చెప్పారు.ఆ వివరాలు ఆయన మాటల్లోనే..దేవుడు స్క్రిప్ట్ రాస్తాడని తరచూ జగన్ రెడ్డి చెప్పేమాట ఇప్పుడది నిజమే అనిపిస్తోంది. జూన్ 4న కూడా అదే నిజమవుతుంది. సరిగ్గా ఏడాది క్రితం చేయని తప్పుకి మా కుటుంబం ఇబ్బందులతో నలిగిపోయింది.. ఏడాది క్రితం నిన్నటి రోజున అంటే మే 10న అమ్మా,నాన్నల పెళ్లిరోజు. చేయని తప్పుకి నాన్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నన్ను అన్యాయంగా జైలుకి పంపించారు. సరిగ్గా ఇదేరోజు అనగా మే 11వ తేదీన రిలీజ్ అయ్యాను. అప్పట్లో కార్యకర్తలే ముందుండి నడిపించారు.. తోడుగా నిలిచారు.పసుపు దళం కొండంత అండగా ఉండడాన్ని మరిచిపోలేను.ఇక నుంచి ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజాక్షేత్రంలోనే ఉండాలని ఆనాడే అనుకున్నాను..అప్పటి నుంచి ప్రతిరోజూ వార్డుల్లో గడప గడపకు తిరిగాను .. అమరావతి రైతుల పాదయాత్రకు రాజమండ్రిలో ఘనస్వాగతం పలికి, అధికార వైసిపి అరాచక ఆగడాలను అడ్డుకున్న సంగతి తెల్సిందే. ఆ సమయంలో మార్గాని భరత్ రామ్ మత కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నించగా తిప్పికొట్టాం. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట మొదలుపెట్టిన పాదయాత్రలో పాల్గొనడమే కాకుండా ఒక్కో మైలు రాయి అధిగమిస్తుంటే ఇక్కడ ఉత్సవాలు చేసాం. రాజమండ్రి కేంద్రంగా జరిగిన మహానాడు విజయవంతానికి కృషి చేసాను. మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి పరిచయం చేస్తూ సాగించిన పర్యటనకు అనూహ్య స్పందన లభించింది. మరోపక్క చంద్రబాబు చేపట్టిన తెలుగుదేశం పిలుస్తోంది యాత్ర జోరుగా సాగింది. ఇంతలోనే స్కిల్ స్కామ్ అంటూ అన్యాయంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి, రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలిస్తే, 53రోజులపాటు ఉద్యమించాం. నారా బ్రాహ్మణి, భువనేశ్వరి తదితరులతో కొవ్వొత్తుల ర్యాలీ, దీక్షలు చేశాం. నారా భువనేశ్వరి సత్యమేవ జయతే దీక్ష, ఉద్యమానికి సంఘీభావంగా విజిల్స్ వేయడం, కంచాలు వాయించడం వంటి ఆందోళన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించాం. అదే సమయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రాజమండ్రి వచ్చి చంద్రబాబు నాయుడిని పరామర్శించడం జరిగింది. టీడీపీతో కలిసి ప్రయాణం చేస్తామని పవన్ కల్యాణ్ ఇక్కడే ప్రకటించడం జరిగింది.వార్డుల వారీగా పర్యటనలు, సూపర్ సిక్స్ పథకాల ప్రచారం కొనసాగిస్తూ వచ్చాం. అధికార వైసిపి చేస్తున్న అరాచక పాలన గురించి ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం తెచ్చాం. టికెట్ గ్యారంటీగా వస్తుందని, విజయం మనదేనని చెబుతుంటే, టికెట్ రాదంటూ అధికార వైసిపి వాళ్లు ప్రచారం చేశారు. వారి దుష్ప్రచారానికి అడ్డుకట్టవేస్తూ చంరబాబు నాయుడు నాకు టికెట్ కేటాయించడంతో వాళ్ళ నోళ్లు మూతపడ్డాయి. టిడిపి, జనసేన, బిజెపి కూటమి గా ఏర్పడడంతో మూడు పార్టీలతో కల్సి ప్రచారం ప్రారంభించాం. ఇది తెలుగుదేశం కంచుకోట.. అయినా ఏమాత్రం ఏమరుపాటు తగదంటూ టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులతో విస్తృత ప్రచారం సాగించాం.. అన్నిచోట్లా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.. మే 13 పోలింగ్ నాడు ప్రజలు టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయడానికి డిసైడ్ అయిపోయారు. ఖచ్చితంగా 50 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధిస్తాం. ఎవరెన్ని చేసినా ప్రజల్లో వచ్చిన మార్పుని ఆపలేరు ..ప్రజల కష్టాలు, కడగండ్లు తీరే రోజు వచ్చేసింది.. జూన్ నాలుగున లెక్కింపు రోజున వైసిపికి ఓటిమి ఎంత దారుణంగా ఉంటుందో ప్రజలు చూపించబోతున్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి , జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, పసుపుదళం కార్యకర్తలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ.. సోమవారం జరిగే పోలింగ్ సందర్భంగా రాజమండ్రి సీటీ నుంచి బ్యాలెట్ లో ఒకటో నెంబర్ గుర్తు ఎదురుగ సైకిలు గుర్తుపై ఓటువేసి నన్ను, అలాగే పార్లమెంట్ బ్యాలెట్ లో నాలుగో నెంబర్ ఎదురుగ ఉన్న కమలం గుర్తుపై ఓటు వేసి రాజమండ్రి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరినీ మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆదిరెడ్డి శ్రీనివాస్ సమాధానాలు చెప్పారు.



## సీతానగరం మండలం సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో
# పలివెల మీడియా సమావేశం

**సీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో రెండు రోజుల్లో జరగబోయే ఎన్నికల ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ పార్టీ జనసేన పార్టీకి మద్దతు ఇవ్వడం జరిగిందని దీనికి కారణం గత ప్రభుత్వాలను చూసామని పేద ప్రజలకు న్యాయం జరగలేదని ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితుల్లో లేవని, ఎమ్మెల్యేలు మంత్రులు హామీలు ఇచ్చారు గాని చేయలేదని నియోజవర్గంలో ఎక్కడా అభివృద్ధి లేదని అన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ఇల్లు కట్టి చేతికి తాళాలు ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నమ్మి జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న బత్తుల బలరామకృష్ణకు మద్దతు ఇచ్చామని ఆయన సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తని ఆయన చేసిన సేవా కార్యక్రమాలను చూచి పేద ప్రజలకు న్యాయం చేస్తారని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతేకాక గత సంవత్సరం సిపిఐ ఎంల్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి రావడం అప్పుడే మద్దతు కావాలని కోరడం జరిగిందని ఆ కారణంగా నియోజవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ తరపున పోటీ చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ఇవ్వడం జరిగిందని పలివెల అన్నారు. ఈ ఎన్నికలలో బత్తుల బలరామకృష్ణకు గాజు గ్లాస్ గుర్తుకు ఓటేయాలని కోరారు . నియోజవర్గంలో ఉన్న సిపిఐ ఎంఎల్ పార్టీ 40 వేల మంది సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరు ఓటేయాలని అదేవిధంగా నియోజవర్గంలో ఉన్న ప్రజలందరూ గ్లాస్ గుర్తుకే ఓటేయాలని ఆయన అభ్యర్థించారు.

## కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు
# తిరుగుబాటు మొదలైంది

### జనసేనా నాయకుడు వరధా సత్యనారాయణ




**సీతానగరం విశ్వం వాయిస్** దినపత్రిక :తూర్పు గోదావరి జిల్లా
సీతానగరం మండలం చిన్నకొండేపూడి గ్రామం నందు జనసేన పార్టీ నాయకుడు వరదా సత్యనారాయణ (చిన్ని) మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, ఆరాచక శక్తులను నియోజకవర్గ ప్రజలు ఉపేక్షించలేకపోతున్నారని అన్నారు. వడ్డీ వ్యాపారస్తులు ప్రజలను మోసం చేస్తూ అమాయకులను పీక్కు తింటున్నా వైకాపా ప్రభుత్వ నాయకులు అండగా నిలబడుతున్నారన్నారు. సీతానగరం మండలంలో వడ్డీ వ్యాపారస్తుల వేధింపులను భరించలేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే ఇసుక ర్యాంపులలో ప్రజలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. అర్హత కలిగిన వారికి ఈ ప్రభుత్వం ఇల్లు కట్టి ఇస్తామని చెప్పి ఈ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. వైసీపీకి ఓటేస్తే ఏం జరుగుతుందో ప్రజలంతా ఆలోచించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ నిధులని వారికి చెందకుండా మాయం చేశారని ఆరోపించారు. కూటమి గెలుపుతో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు దొరుకుతాయని ఉద్యోగం వచ్చే వరకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అందుతుందని అన్నారు. వైసీపీ పాలనలో నిత్యావసరాల ధరలు బాగా పెరిగాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత తలుచుకుంటే రాజానగరం నియోజకవర్గంలో మార్పు తప్పనిసరిగా వస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తేనే పవన్ కళ్యాణ్ కేంద్రం నుండి నిధులను తీసుకుని వచ్చి రాజానగరం నియోజకవర్గన్ని మరింతగా అభివృద్ధి చేస్తారని అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో జనసేన బిజెపి తెలుగుదేశం కూటమి అభ్యర్థి అయిన బత్తుల బలరామకృష్ణను గెలిపించుకునేందుకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నానని వరదా చిన్ని అన్నారు.

## అనంతపల్లి టోల్ ప్లాజా వద్ద
# రూ. 7 కోట్ల నగదు పట్టివేత



**నల్లజర్ల, విశ్వం వాయిస్ దినపత్రిక:**
నల్లజర్ల మండలం అనంతపల్లి టోల్ ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న 7 కోట్ల రూపాయల నగదు,7 అట్టపెట్టెల్లో తరలిస్తుండగా పట్టుకున్న తూర్పుగోదావరి జిల్లా పోలీసు పట్టుకున్నారు.అనంతపల్లి వద్ద టాటా ఏస్ వాహనాన్ని ఢీకొట్టిన లారీ, బోల్తాపడిన టాటా ఏస్ వాహనంలో తౌడు బస్తాల మధ్య 7 అట్టపెట్టెల్లో 7 కోట్ల రూపాయల నగదును అక్రమంగా తరలిస్తుండగా గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అనుక్షణం అప్రమత్తం చేశారు. నల్లజర్ల మండలం అనంతపల్లి శివారులో టాటా ఏస్ వ్యాన్లో తరలిస్తున్న నోట్ల కట్టలు వెలుగు చూశాయి. అనంతపల్లి వద్దతెల్లవారుజామున రాజమండ్రి వెళ్కపు వస్తున్న ఓతవుడు లోడు వ్యాన్ ను ఎదురుగా లారీ ఢీకొట్టడంతో వ్యాను బోల్తా పడింది. ఆవ్యానులో నోట్ల కట్టలు వెలుగు చూసాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి వ్యాన్ ను పరిశీలించగా తౌడు బస్తాల మధ్య ఏడు పెద్ద ఆట్టెపెట్టెల్లో అక్రమంగా తరలిస్తున్న భారీగా నోట్ల కట్టలు ఉన్నట్టు నల్లజర్ల పోలీసులు గుర్తించారు. అయితే ఈ డబ్బు ఎవరిది.? ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు..? ఎక్కడికి తీసుకువెళుతున్నారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలు కూడా తమవంతుగా ఎవరైనా ఇటువంటి అక్రమ రవాణాలకు పాల్పడినచో వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కు గాని లేదా డయల్ 112 గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

# రాజమండ్రిలో భరత్ విజయం తథ్యం

**టీడీపీకి కౌంట్ డౌన్ స్టార్ట్..**

**వైసీపీ విజయ దుందుభి మ్రోగించబోతోంది..**

**టీడీపీ కుతంత్రాలకు ఇక చెల్లు చీటీ..**

**మాజీ ఎమ్మెల్యే, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు జోస్యం..**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** రాజమండ్రి సిటీలో టీడీపీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని, సిటింగ్ ఎంపీ మార్గాని భరత్ రామ్ సిటీ ఎమ్మెల్యేగా విజయం సాధించబోతున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచార ఘట్టం ఆఖరి రోజు శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రుడా ఛైర్మన్ రౌతు మాట్లాడుతూ రాజమండ్రి సిటీ ఎన్నికలలో భరత్ అధిక మెజారిటీతో విజయం సాధించడం తథ్యం అన్నారు. రాజమండ్రి అసెంబ్లీ చరిత్రలోనే రికార్డు బ్రద్దలు కొట్టబోతోందని చెప్పారు. ఎంపీగా భరత్ నగరాభివృద్ధికి చేసిన కృషి సామాన్యమైనదేమీ కాదన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట నష్టాలలో పాలుపంచుకుని ఒక కుటుంబ సభ్యునిలా మమేకం కావడం ఎంపీ భరత్ కే దక్కిందన్నారు. సామాన్యుల్లో ఒకరిగా ఆయన చొచ్చుకుపోయారని, వారందరి అభిమానాన్ని భరత్ సంపాదించారని చెప్పారు. అలాగే రాజమండ్రి నగర అభివృద్ధి విషయంలో భరత్ ఒక ఎంపీగా ఎంతో శ్రమించారంటూ కితాబునిచ్చారు. తను పుట్టి పెరిగిన ఊరుకు మంచి చేయాలనే భరత్ సంకల్పం రాజమండ్రి నగర రూపురేఖలే మార్చేలా చేసిందన్నారు. రాజమండ్రిని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతోమంది వచ్చి వెళ్ళారు కానీ..ఏ ఒక్కరూ నగర అభివృద్ధి విషయాన్ని పట్టించుకోలేదని అన్నారు. దివంగత వైఎస్సార్ హయాంలో జరిగిన అభివృద్ధి, మళ్ళా ఇన్నాళ్ళకు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ, ప్రోత్సాహంతో ఎంపీ భరత్ ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారని రౌతు తెలిపారు. మోరంపూడి జంక్షన్ వద్ద అనేక ఘోర ప్రమాదాలు సంభవించి వందల ప్రాణాలు పోయాయని, అనేక కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చాయని..టీడీపీ అధికారంలో ఉండి కూడా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించలేకపోయారని ధ్వజమెత్తారు. ఎంపీ భరత్ లోక్‌సభలో ప్రస్తావించి, కేంద్ర హైవే మినిస్టర్, హైవే ఉన్నతాధికారుల వద్దకు పట్టువదలని విక్రమార్కుడిలా ఒకటికి పదిసార్లు తిరిగి సాధించారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీగా ఉన్నప్పుడు,



మాజీ ఎంపీ మురళీమోహన్ కూడా ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించలేదంటే నగరంపైనా, ప్రజలపైనా వీరికున్న నిర్లక్ష్యం ఎటువంటిదో స్పష్టం అవుతుందన్నారు. ఎంపీగా భరత్ నగరంలో ఒకటీ రెండు అభివృద్ధి పనులు కాదు..ఎన్నో చేసి ప్రజలందరి చేతా శభాష్ అనిపించుకున్నారు. ఎంపీగా నూరు శాతం మార్కులు సంపాదించుకున్నారు. ప్రజలందరికీ భరత్ పై పూర్తి విశ్వాసం, ఏదైనా చేయగలడనే నమ్మకం ఉందని..ఎమ్మెల్యేగా మరింత రెట్టించిన ఉత్సాహంతో భరత్ చేయగలడనే అభిప్రాయం ఉందన్నారు. ఎమ్మెల్యేగా భరత్ ను గెలిపించాలనే ప్రజల నిర్ణయాన్ని ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మార్చలేరనేది తన నమ్మకమని రౌతు సూర్యప్రకాశరావు చెప్పారు. ర్యాలీకి నగరంలోని అన్ని వార్డుల నుంచి స్వచ్ఛందంగా తరలి రావడమే ఇందుకు నిదర్శనంగా తెలిపారు. టీడీపీ కౌంట్ డౌన్ స్టార్టయిందని..మరో 48 గంటల్లో తమ ఎమ్మెల్యేగా మార్గాని భరత్ రామ్ కు ప్రజలంతా ఓట్లువేసి తమ అభిమానాన్ని చాటుకోనున్నారని రౌతు తెలిపారు. ఈ ఎన్నికలలో రాజమండ్రి ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు వైఎస్సార్ సీపీ ఖాతాలో జమ కానున్నాయని రౌతు సూర్యప్రకాశరావు జోస్యం చెప్పారు.

# ఎన్డీఏ కూటమిని గెలిపించండి

## అభివృద్ధిలో భాగస్వాములు కండి- నివేదిత.



**- ఎన్డీఏ గెలుపుకి మండలంలో జోరుగా ప్రచారం.**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అధికారం ఇచ్చి దేశ రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి కుమార్తె నివేదిత అన్నారు. శనివారం ఆమె ఎన్డీఏ ఆధ్వర్యంలో కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం, కోటి తదితర గ్రామాల్లో ఎన్డీఏ విజయానికి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి, రాష్ట్ర అభివృద్ధికి యువత భవిష్యత్తుకు ఉజ్వల భవిష్యత్తు అందించే ఎన్డీఏ కూటమికి రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి తన మాతృమూర్తి దగ్గుపాటి పురందేశ్వరికి కలువపువ్వు గుర్తుపైన, రాజనగరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణకు గాజు గ్లాస్ గుర్తుపైన తమ పవిత్రమైన ఓటు వేసి అధికారాన్ని ఇవ్వాలని ఆమె కోరుకొండ మండల ప్రజలను అభ్యర్థించారు. భాజపా, ఎన్డీఏ కూటమితో విజయంతో రాష్ట్రంలో ప్రజారాజక పాలన ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, భాజపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, అడపా వీరబాబు, పలువురు తెదేపా, జనసేన భాజపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటర్ మహాశయులారా నన్ను గెలిపిస్తే
# సేవకుడై పని చేస్తా: డాక్టర్ పితాని

**కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పితాని రోడ్ షో...**

**స్టెతస్కోప్ కు ఓట్లు వేసి అసెంబ్లీకి పంపాలని పితాని అభ్యర్ధన...**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్** న్యూస్: ఓటర్ మహాశయులారా నన్ను గెలిపిస్తే సేవకుడై పని చేస్తా అని స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ పితాని అన్నవరం అన్నారు. ఎన్నికల ప్రచారం ఆఖరి రోజు కావడంతో స్వతంత్ర అభ్యర్థి పితాని అన్నవరం తన గుర్తు స్టెతస్కోప్ తో రోడ్ షో నిర్వహించి నియోజకవర్గం అంతా సుడిగాలి పర్యటన చేశారు. ప్రజలను అభ్యర్థిస్తూ మంచి వ్యక్తికి ఓట్లు వేస్తే నియోజకవర్గ సస్యశ్యామలంగా ఉంటుందని అలాగే విద్యావంతుడైన నన్ను వైద్య సేవలో ప్రజలకు సేవలు అందిస్తున్న ఒక డాక్టర్ గా గుర్తించాలని మీసేవక వచ్చానని స్టెతస్కో గుర్తుపై ఓట్లు వేస్తే సేవకుడు పని చేస్తానని రెండు చేతులు జోడించి ముకిళిత హస్తాలు చిరు మందహాసంతో ప్రజలను అభ్యర్థించారు అన్నవరం కు అడుగడుగున బీసీలు ఎస్సీలు మైనార్టీలు బలహీనవర్గాలు పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు.

## దేశ చరిత్రలో రాజకీయాలకు దేవుళ్ళను వాడిన
# ఏకైక వ్యక్తి నరేంద్రమోదీ

**సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి.శ్రీనివాస్ రావు ఆరోపణ**



**చింతూరు, విశ్వంవాయిస్ న్యూస్**
భారత దేశ ఎన్నికల చరిత్రలో ఓట్ల కోసం మరో మార్గంలేక దేవుళ్ళను వాడిన ఏకైక వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని, సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి.శ్రీనివాస్ రావు ఆరోపించారు. ఈ మేరకు శనివారం శ్రీనివాస్ రావు ఒ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. లౌకిక భారత దేశంలో ఇలాంటి వ్యక్తి చాలా ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశంలోని యువత ఈ ఎన్నికల్లో మత సామరస్యం, లౌకిక వాదాన్ని కాపాడుకునే విధంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. అరకు పార్లమెంట్ సిపిఎం ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనరస ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై, రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం సిపిఎం ఎం.ఎల్. ఎ అభ్యర్థి లోతా రామారావు ఎన్నికల గుర్తు, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై తమ అమూల్యమైన ఓట్లేసి గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు.

## దళితులను మోసం చేసిన
# వైసీపీని ఓడించండి

**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమానించిన దళిత ద్రోహి వైయస్ జగన్**



**కాకినాడ,విశ్వం వాయిస్ దినపత్రిక::**
దళితులను మోసం చేసిన వైఎస్ఆర్ పార్టీని జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఓడించి తగినబుద్ధి చెప్పాలని దళిత వర్గాల ఫెడరేషన్ (డి.వి.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు అన్నారు.శనివారం కోటగుమ్మం నందు కూటమి అభ్యర్థులకే దళితుల మద్దతు పోస్టర్ ను పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మరియు జనసేన పార్టీ జాతీయ నాయకులు వేములపాటి అజయ్ కుమార్ చేతుల మీద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చెట్టే రాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరగాలంటే టిడిపి బిజెపి జనసేన కూటమి అధికారంలోకి రావాలని అన్నారు.పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపుకు దళితులు అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.డా.అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకొని అంబేద్కర్ను దళితులను అవమానించిన అహంకారి జగన్ అని అన్నారు.ఎస్సీ ఎస్టీలకు చెందిన 27 దళిత పథకాలను రద్దుచేసి దళితులను మోసం చేసిన పెత్తందారీ జగన్ అని వైసిపి ప్రభుత్వాన్ని దళితులంతా ఏకమై గద్దె దించాలన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో దళిత సంక్షేమానికి ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు.ఇలాంటి సమయంలో ఓడించకపోతే దళితులకు భవిష్యత్తు ఉండదన్నారు. టిడిపి జనసేన బిజెపి అధికారంలోకి వస్తేనే దళితులకు భవిష్యత్తు ఉంటుందని ధీమా వ్యక్తంచేశారు. 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి సీట్ల పంపిణీలో మాల మాదిగలకు సమన్యాయం చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణకు కూటమీ అనుకూలంగా ఉందని అందుకే కూటమికే దళితుల మద్దతు అని స్పష్టం చేశారు. జగన్ అధికారంలోకి వస్తే దళితులను బానిసలుగా చూస్తారని వ్యాఖ్యానించారు.దళితులపై దాడులు హత్యలు,అత్యాచారాలు జరిగినా జగన్ నోరు విప్పలేదని విమర్శించారు. దళిత డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును పక్కన కూర్చోబెట్టుకుని ప్రోత్సహిస్తున్నారని, సీతానగరంలో ప్రసాద్ కి శిరోముండనం జరిగితే దోషులపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు.జగన్ దళితుల మేనమామ కాదని దళితులను దగాచేసిన దగాకోరు అని ఈఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి పంపాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎం డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాపవరపు కుమార్ నాయకులు జిల్లా నాయకులు గాలింకి పవన్,కొల్లి చైతన్య ,రేవు విజయ్ స్థానిక దళిత నాయకులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో వైసీపీ భారీ ర్యాలీ..

**గూడూరి,భరత్ లపై కురిసిన పూలవర్షం..**

**కదలివచ్చిన జనసంద్రం**

**అడుగడుగునా మహిళల మంగళ హారతులు**

**వందల వాహనాలపై తరలివచ్చిన అభిమానులు..**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
ఎన్నికల ప్రచార ఘట్టం ఆఖరి రోజు శనివారం నగర వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గోదావరి నదికి పోటీ అన్నట్టు జనసంద్రం ఉవ్వెత్తున ఎగసి పడింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా ఆడా మగా తారతమ్యం లేకుండా వేలాదిగా తరలివచ్చి సిటింగ్ ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. భరతన్నకు జై, డాక్టర్ గూడూరికీ జై అనే నినాదాలు నగరమంతా మార్మోగాయి. తొలుత ఈ ర్యాలీ నగరంలోని తిలక్ రోడ్డు డాక్టర్ గూడూరి కార్యాలయం నుంచి ప్రారంభమైంది. ఏవీ అప్పారావు రోడ్డు, లాలా చెరువు, సీటీఆర్ఐ సెంటర్, క్వారీ మార్కెట్, బ్రదరన్ చర్చి, మార్కెట్ యార్డ్, పేపర్ మిల్లు, సీతంపేట, గోకవరం బస్టాండు జంక్షన్, దేవీ చౌక్, అజాద్ చౌక్, కోట గుమ్మం, మెయిన్ రోడ్డు మీదుగా కొనసాగింది. ర్యాలీ అగ్ర భాగాన్ని ఓపెన్ టాప్ వాహనంపై సిటీ, లోక్‌సభ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు మార్గాని భరత్ రామ్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. వివిధ సెంటర్లలో ప్రజలు పూలదండలు, శాలువాలతో సత్కరించి, ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. సిటీ ఎమ్మెల్యేగా భరత్, ఎంపీగా డాక్టర్ గూడూరి విజయాన్ని ప్రజలు ఎప్పుడో ఖాయం చేశారని, అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారంటూ పలువురు అభినందనలు తెలిపారు. పలుచోట్ల మహిళలు ర్యాలీకి ఎదురెళ్ళి మంగళ హారతులిచ్చారు. భారీ బాణాసంచా కాల్చి అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. ప్రతీ సెంటర్లో వైసీపీ ర్యాలీ కోసం వందలాదిగా ప్రజలు గంటల తరబడి వేచి చూడటం కనబడింది. ఆ తరువాత ర్యాలీ వెంట ముందుకు కదిలారు. అన్ని జంక్షన్లు, వార్డుల నుంచి వందలు వేలుగా ఏకమై ర్యాలీ ముగిసే సమయానికి జనసంద్రంగా మారింది. ఈ ర్యాలీ ఆసాంతం భరత్ అన్న జై, డాక్టర్ గూడూరికీ జై, సీఎం జగన్మోహన్ రెడ్డికీ జై నినాదాలతో హోరెత్తింది. ఎన్నికల ప్రచార ఘట్టం ఆఖరి రోజున వైసీపీ ర్యాలీ ఒక ప్రభంజనాన్ని సృష్టించింది. నగర ప్రజలు విశేషంగా పాల్గొన్న ఈ ర్యాలీ వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయ సంకేతాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, వైసీపీ సీనియర్ నేత నందెపు శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసిన వైసీపీని ఓడించండి

**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమానించిన దళిత ద్రోహి వైయస్ జగన్**

**కాకినాడ,విశ్వం వాయిస్ దినపత్రిక::**
దళితులను మోసం చేసిన వైఎస్ఆర్ పార్టీని జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఓడించి తగినబుద్ధి చెప్పాలని దళిత వర్గాల ఫెడరేషన్ (డి.వి.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు అన్నారు.శనివారం కోటగుమ్మం నందు కూటమి అభ్యర్థులకే దళితుల మద్దతు పోస్టర్ ను పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మరియు జనసేన పార్టీ జాతీయ నాయకులు వేములపాటి అజయ్ కుమార్ చేతుల మీద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చెట్టే రాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరగాలంటే టిడిపి బిజెపి జనసేన కూటమి అధికారంలోకి రావాలని అన్నారు.పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపుకు దళితులు అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.డా.అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకొని అంబేద్కర్ను దళితులను అవమానించిన అహంకారి జగన్ అని అన్నారు.ఎస్సీ ఎస్టీలకు చెందిన 27 దళిత పథకాలను రద్దుచేసి దళితులను మోసం చేసిన పెత్తందారీ జగన్ అని వైసిపి ప్రభుత్వాన్ని దళితులంతా ఏకమై గద్దె దించాలన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో దళిత సంక్షేమానికి ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు.ఇలాంటి సమయంలో ఓడించకపోతే దళితులకు భవిష్యత్తు ఉండదన్నారు. టిడిపి జనసేన బిజెపి అధికారంలోకి వస్తేనే దళితులకు భవిష్యత్తు ఉంటుందని ధీమా వ్యక్తంచేశారు. 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి సీట్ల పంపిణీలో మాల మాదిగలకు సమన్యాయం చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణకు కూటమీ అనుకూలంగా ఉందని అందుకే కూటమికే దళితుల మద్దతు అని స్పష్టం చేశారు. జగన్ అధికారంలోకి వస్తే దళితులను బానిసలుగా చూస్తారని వ్యాఖ్యానించారు.దళితులపై దాడులు హత్యలు,అత్యాచారాలు జరిగినా జగన్ నోరు విప్పలేదని విమర్శించారు. దళిత డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును పక్కన కూర్చోబెట్టుకుని ప్రోత్సహిస్తున్నారని, సీతానగరంలో ప్రసాద్ కి శిరోముండనం జరిగితే దోషులపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు.జగన్ దళితుల మేనమామ కాదని దళితులను దగాచేసిన దగాకోరు అని ఈఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి పంపాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎం డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాపవరపు కుమార్ నాయకులు జిల్లా నాయకులు గాలింకి పవన్,కొల్లి చైతన్య ,రేవు విజయ్ స్థానిక దళిత నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేస్తే సొమ్ములు పంచడమెందుకు ?

**వైసిపి, టిడిపికి ఆర్‌పిసి నేత మేడా చురకలు.**

**గాజుగ్లాస్‌పై నా పోరాటం ఆగదు.**

**ఎంపిగా ఎవరు గెలిచినా కోర్టులో సవాల్ చేస్తా.**

**నిజమైన అభివృద్ధికి ఆర్‌పిసి ని గెలిపించండి**

**ఆర్.పి.సి వ్యవస్థాపకులు మేడా శ్రీనివాస్**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** రాజమహేంద్రవరం నగరాన్ని తాము అభివృద్ధి చేశామంటే తాము అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి, టిడిపి అభ్యర్థులు ఎన్నికల్లో గెలవడానికి సొమ్ములు ఎందుకు పంచుతున్నారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాజమండ్రి అసెంబ్లీ , పార్లమెంట్ అభ్యర్థి మేడా శ్రీనివాస్ ప్రశ్నించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ నిన్నటి వరకు అభివృద్ధి అంటూ జపం చేసిన టిడిపి, వైసిపి అభ్యర్థులు గత రెండు రోజుల నుండి ఓటర్లను ప్రలోబపట్టే ప్రయత్నాలకు తెరతీసారని విమర్శించారు. టిడిపి, వైసిపిలు రాజమండ్రి అభివృద్ధికి పాటుపడింది ఏమీ లేదన్నారు. డబ్బులు పంపిణీలో వైకాపా, టిడిపి అభ్యర్థుల అనుచరులు చేతివాటం చూపుతున్నారని, ఒక్కోచోట ఒక్కో విధంగా డబ్బులు పంచడమే కాకుండా, వృద్ధులకు పంచాల్సిన సొమ్ములను వారే నొక్కేస్తున్నారని అన్నారు. వైసిపి, టిడిపి అభ్యర్థులు ఓటుకు నోటు పంచుతుంటే ఎన్నికల కమిషన్ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. పోలీసులు ఎందుకు డబ్బులు పంపిణీని అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. పోలీసు టోల్‌గేట్లు ఏర్పాటు చేసినప్పటికీ డబ్బులు పంపిణీ ఎందుకు అడ్డుకో లేకపోతున్నారని ఆయన నిలదీశారు. రాత్రి తెల్లవార్లు యధేచ్ఛగా డబ్బులు పంపిణీ జరుగుతుందన్నారు. వైసిపి, టిడిపిలు చేసిన అభివృద్ధి ఏమిటో మొన్న కురిసిన వర్షానికే భయటపడిందని ఆయన ఎద్దేవాచేశారు. తనకు పార్లమెంట్‌కు కేటాయించి "గాజు గ్లాస్"ను ఎన్నికల కమిషన్ వెనక్కి తీసుకోవడంపై న్యాయస్థానంలో తన పోరాటం ఆగదన్నారు. ఎన్నికల నియమావళిలోని 10(5) నిబంధన మేరకు తనకు కేటాయించిన గుర్తును వెనక్కి తీసుకున్నామని చెబుతున్నారని, అయితే ఎన్నికల నియమావళిలో అటువంటి నిబంధన ఏమీ లేదన్నారు. ఎన్నికల కమిషన్ ఎన్ని కోట్లు తీసుకుని "గాజుగ్లాస్"పై ఇటువంటి అడ్డగోలు నిర్ణయం తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. గాజుగ్లాస్ పై తాను కోర్టును ఆశ్రయించగా ఎన్నికల నియమావళిలో అటువంటి నిబంధన ఏమీ లేదని కోర్టు అభిప్రాయపడిందని, తన వాదనలు వినడానికి జూన్ 18వ తేదీని కోర్టుకు రమ్మందన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్‌లో ఎవరు ఎంపిగా గెలిచినా చాలెంజ్ చేసే అవకాశాన్ని కోర్టు తనకు ఇచ్చిందన్నారు. అధికారుల వ్యవహారం చూస్తుంటే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతాయన్న నమ్మకం పోయిందన్నారు. ఇప్పటికే ఈ వి ఎం లలో తమకు కావాల్సిన వారికి ఓట్లు నిక్షిప్తం చేసి ఉంటారేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ప్రజా స్వామ్యాన్ని గౌరవించే వ్యక్తులుగా తాము ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. రాజమండ్రి ప్రజలు చైతన్యవంతులు, విజ్ఞులని నగరాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయని టిడిపి, వైసిపిలను ఓడిరచి ఆర్‌పిసి పార్టీ ని గెలిపిస్తారన్నారు. గోదావరి ప్రక్షాళన, నగర ప్రజలకు పరి శుద్ధమైన మంచినీరు అందించే ఏకైక లక్ష్యంతో ఆర్‌పిసి గత 30ఏళ్ళగా పోరాడుతుందన్నారు. నగరాభివృద్ధి, మీ బిడ్డల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఓటును వినియోగించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు, జగన్‌లకు ఓటు వేసి మీ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఆర్‌పిసికి ఒక్క అవకాశం ఇస్తే నగర ప్రజలకు స్వచ్ఛమైన మంచీనీరు అందిస్తామన్నారు. నైతికంగా ఇప్పటికే తాను గెలిచానని మేడా పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు పెండ్యాల కామరాజు, కాసా రాజు, కొత్తపల్లి భాస్కరరామం, సిమ్మా దుర్గారావు, దుడ్డే సురేష్, వర్ధనపు శరత్‌కుమార్, దుడ్డే త్రినాధ్, ఆకుల మణి కాంత్, గుడ్ల దుర్గా ప్రసాద్, బసా సోనియా, వాడపల్లి జ్యోతీష్, బత్తిన శివన్నారాయణ, అడపా దేవుడు, ద్వాదశి శ్రీనివాస్, లంక దుర్గాప్రసాద్, బర్ల ప్రసాద్, ఎండి ఇక్బాల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## అక్కచెల్లెమ్మల ఓట్లన్నీ జగనన్నకే....

### ఎంపీ చింతా అనురాధ




**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అక్కచెల్లెమ్మల ఓట్లు జగనన్నకే అనే నినాదంతో శనివారం అల్లవరం మండలంలోని మొగళ్లమూరులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఆధ్వర్యంలో "జగనన్నే నమ్ముతాం" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ చూడని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మహిళల సాధికారతే ధ్యేయంగా అమ్మఒడి, వైయస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా, ఈబీసీ నేస్తం, సున్నా వడ్డీ రుణాలు వంటి అనేక పథకాలు అమలు చేసి రాష్ట్రంలోని మహిళల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. ఇవే కాకుండా 30 లక్షల మంది ఆడపడుచులకు ఇళ్లు ఏర్పాటు చేస్తూ, వారి సొంతింటి కలలను సాకారం చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో, మే 13న జరిగే ఎన్నికల్లో మహిళలందరూ జగనన్నకే ఓట్లు వేసి మరోసారి వైయస్ఆర్సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ , హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాలముని కుమారి , జెడ్పీటీసీలు కొనుకు గౌతమి , మట్టా శైలజ , బల్ల ప్రసన్న , మహిళా ఎంపీటీసీలు, సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సౌర విద్యుత్ ఉత్పత్తిలో దూసుకెళ్తున్న ఇండియా..

# ప్రపంచంలో ఎన్నో స్థానం అంటే..



ప్రపంచం దృష్టి సౌర విద్యుత్ పై ఉంది. పర్యావరణ హితంగా విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసే క్రమంలో థర్మల్ పవర్ ఉత్పత్తిని తగ్గించేందుకు ప్రపంచ వ్యాప్తంగా చర్యలు ప్రారంభించాయి. ఈ క్రమంలో సోలార్ పవర్ ను ప్రత్యామ్నాయంగా పరిగణిస్తున్నారు. మన దేశంలో కూడా వేగంగా సోలార్ పవర్ కు మారుతున్నారు. ఇప్పటికే పెద్ద హోటళ్లు, హాస్పిటళ్లు వంటివి సోలార్ ప్యానల్స్ పెట్టుకుంటున్నాయి. ఇది ప్రపంచంలో మన స్థానాన్ని బాగా మెరుగుపరచింది. 2023 ఏకంగా ప్రపంచంలోనే మూడో అతి పెద్ద సౌర విద్యుత్ జనరేటర్‌గా అవతరించింది. వేగవంతమైన సౌర విద్యుత్ విస్తరణలో జపాన్ ను అధిగమించింది. గ్లోబల్ ఎనర్జీ థింక్ ట్యాంక్ ఎంబెర్ నివేదిక ప్రకారం 2015లో సౌరశక్తి విస్తరణలో భారతదేశం తొమ్మిదో స్థానంలో ఉంది.

**2023లో 5.5శాతం..**


2023లో సోలార్ గ్లోబల్ విద్యుత్‌లో మన దేశం రికార్డు స్థాయిలో 5.5 శాతం ఉత్పత్తి చేసింది. ప్రపంచ ట్రెండ్‌కు అనుగుణంగా, భారతదేశం చివరిగా సౌరశక్తి నుంచి 5.8 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది. ఈ విషయాన్ని ఎంబర్ తన "గ్లోబల్ ఎలక్ట్రిసిటీ రివ్యూ"లో నివేదించబడింది. ఈ సందర్భంగా ఎంబర్ ఆసియా ప్రోగ్రామ్ డైరెక్టర్ ఆదిత్య లోల్లా మాట్లాడుతూ స్వచ్ఛమైన విద్యుత్‌ను పెంచడం కేవలం విద్యుత్ రంగంలో కర్బన ఉద్గారాలను తగ్గించడమే కాక పెరుగుతున్న విద్యుద్దీకరణ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.

భారతదేశం 2023లో సౌర ఉత్పత్తిలో ప్రపంచంలో నాల్గో అతిపెద్ద పెరుగుదలను చూసింది (ం18 టెరావాట్ అవర్స్ లేదా %ఔష్ట్ర%), చైనా (ం156 %ఔష్ట్ర%), యునైటెడ్ స్టేట్స్ (ం33 %ఔష్ట్ర%) బ్రెజిల్ (ం22 %ఔష్ట్ర%). మొత్తంగా, మొదటి నాలుగు సోలార్ వృద్ధి దేశాలు 2023లో 75 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2023లో ప్రపంచ సౌర ఉత్పత్తి 2015 కంటే ఆరు రెట్లు ఎక్కువ అని ఎంబర్ పేర్కొంది.

భారతదేశంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి 2015లో 0.5 శాతం ఉండగా.. 2023లో 5.8శాతానికి పెరిగింది. వాతావరణ మార్పులపై పోరాడే జాతీయ ప్రణాళికలో భాగంగా, భారతదేశం 2030 నాటికి శిలాజ ఇంధనం ఆధారిత ఇంధన వనరుల నుంచి 50 శాతం కుమ్యూలేటివ్ విద్యుత్ వ్యవస్థాపన సామర్థ్యాన్ని సాధించడానికి కట్టుబడి ఉంది.

గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సీఓపీ28 వాతావరణ మార్పు సదస్సులో, ప్రపంచ నాయకులు 2030 నాటికి ప్రపంచ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచేందుకు చారిత్రాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఐఈఏ గ్లోబల్ ఆర్ఈ సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచడం, ఇంధన సామర్థ్యాన్ని రెట్టింపు చేయడం ద్వారా సగటు ఉష్ణోగ్రత పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయడంలో కీలకమని పేర్కొంది. 2030 నాటికి పునరుత్పాదక సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలని యోచిస్తున్న కొన్ని దేశాలలో భారతదేశం ఒకటి.

# భయపెడుతున్న కుంకుమపువ్వు ధర.. కేజీ ధర ఎంతటే?



నవతెలంగాణ - హైదరాబాద్: సుగంధ ద్రవ్యాల రారాణిగా పిలుచుకునే కుంకుమపువ్వుకు ఇజ్రాయెల్-గాజా యుద్ధం ఎఫెక్ట్ తగిలింది. ప్రపంచవ్యాప్తంగా కుంకుమపువ్వు కొరత నేపథ్యంలో దీని ధర అమాంతం పెరిగింది. నాణ్యత కలిగిన పువ్వు ధర రిటైల్ మార్కెట్లో కిలో రూ.4.95 లక్షలుగా ఉంది. ఇది ప్రస్తుత బంగారు ధర కంటే దాదాపు ఏడు రెట్లు ఎక్కువ. కుంకుమపువ్వు ఉత్పత్తిలో ఇరాన్ మొదటి స్థానంలో ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా పండే ఉత్పత్తిలో 90 శాతం ఇరాన్ నుంచే వస్తుంది.

ఏటా అది 430 టన్నుల ఉత్పత్తి చేస్తుంది. అయితే గత కొన్ని నెలలుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఇరాన్ నుంచి కుంకుమపువ్వు సరఫరా తగ్గిపోయింది. దీంతో కొరత వలన దేశీయంగా ఉత్పత్తవుతున్న పంటకు డిమాండ్ పెరిగింది. ఫలితంగా హోల్సేల్ మార్కెట్లో 20 శాతం, రిటైల్ అవుట్లెట్లలో సుమారు 27 శాతం ధరలు పెరిగాయి.

భారత్లో జమ్మూకశ్మీర్లోని కొన్ని ప్రాంతాల్లో ఈ పంటను ఎక్కువగా పండిస్తారు. ప్రస్తుతం ఇక్కడ దీని ఉత్పత్తి 3 టన్నుల కంటే తక్కువగా ఉంది. దేశీయంగా ఉన్న వ్యాపారులు అవసరాలకు పోను మిగిలిన పువ్వును ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడానికి ముందు కుంకుమపువ్వు ధర కిలోకు రూ.

2.8-3 లక్షలుగా ఉండగా, ఆ తర్వాత అది రూ.3.5-3.6 లక్షలకు చేరుకోగా, ఇప్పుడు దాని ధర రూ.4.95 లక్షలకు పైనే ఉండటం గమనార్హం. దేశంలో కశ్మీర్ కుంకుమపువ్వు ఉత్పత్తి గత 13 సంవత్సరాలుగా గణనీయంగా తగ్గింది. మాములుగా ప్రపంచవ్యాప్తంగా కశ్మీర్ కుంకుమపువ్వుకు మంచి డిమాండ్ ఉంటుంది. అత్యుత్తమ నాణ్యత ఆధారంగా 2020లో దీనికి భౌగోళిక సూచిక (%+×%) ట్యాగ్ని అందించారు. భారత్ నుంచి %ఖాజు%, అమెరికా, ఆస్ట్రేలియా, నేపాల్, కెనడాతో సహా వివిధ దేశాలకు కుంకుమపువ్వు ఎగుమతి జరుగుతుంది. దీనిని భారత్లో పాంపోర్ జిల్లాతో పాటు, శ్రీనగర్ శివార్లలోని బుద్గామ్, జమ్మూలోని కిష్త్వార్ జిల్లాలో సాగు చేస్తారు.




# ఉదయం లేవగానే మీ చేతులు, కాళ్ళలో జలదరింపు అనిపిస్తుందా?

## ప్రమాదమే.. కారణం ఏంతో తెలుసా?



శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యంగా తినడం, సమయానికి వ్యాయామం చేయడం వంటివి. కానీ కొన్నిసార్లు అలాంటి కొన్ని లక్షణాలు శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. అసలు కారణం అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలలో ఒకటి చేతులు, కాళ్ళలో జలదరింపు. తరచుగా ఈ సమస్య నిరంతరం కూర్చోవడం లేదా నిలబడి ఉండటం, శరీరంలోని ఏదైనా భాగంపై ఎక్కువసేపు బరువు పెట్టడం వల్ల సంభవిస్తుంది. కానీ మీరు దీన్ని చేయకపోతే, ఇప్పటికీ ఈ సమస్య సంభవిస్తుంది. అప్పుడు మీరు దానికి కారణాన్ని తెలుసుకోవాలి.

**చేతులు, కాళ్ళలో జలదరింపుకు కారణమేమిటి?**

చేతులు, కాళ్ళలో జలదరింపునకు అనేక కారణాలు ఉండవచ్చు. విటమిన్ లోపం వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. నరాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని విటమిన్లు అవసరం. విటమిన్ %దీ%12, విటమిన్ %దీ%6, విటమిన్ %దీ%1, విటమిన్ %జు%, విటమిన్ %దీ%9 లేదా ఫోలేట్ వంటివి. విటమిన్ %దీ%12 కణాలకు శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మూలంగా పరిగణించబడుతుంది. శరీరంలో ఏదైనా విటమిన్ లోపం ఉంటే ఈ సమస్య రావచ్చు.
మధుమేహం వల్ల కాళ్లు, కాళ్లలో, కొన్నిసార్లు చేతులు, చేతుల్లో జలదరింపు ఉంటుంది. రక్తంలో చక్కెర అధిక మొత్తంలో నరాల నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య వల్ల శరీరంలోని నరాలకు సరఫరా చేసే రక్తనాళాలు కూడా దెబ్బతింటాయి. నరాలకు తగినంత ఆక్సిజన్ లభించనప్పుడు. అవి సరిగ్గా పనిచేయవు. చుట్టుపక్కల కణజాలాల నుండి సిరలపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, సిరలు ఎండిపోవడం జరగవచ్చు. శరీరంలోని అనేక భాగాలలోని నరాలు కుదించబడి చేతులు లేదా పాదాలను ప్రభావితం చేస్తాయి. దీనివల్ల జలదరింపు, తిమ్మిరి లేదా నొప్పి వస్తుంది.

కిడ్నీలు శరీరానికి అనుగుణంగా సరిగా పనిచేయనప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు మూత్రపిండాల వైఫల్యానికి కారణమవుతాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, ద్రవం, వ్యర్థ పదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వలన నరాల దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చేతులు, కాళ్ళలో జలదరింపు సమస్య వస్తుంది.

అతిగా మద్యం సేవించడం వల్ల కూడా నరాలు, కణజాలం దెబ్బతింటుంది. ఇందులోని విటమిన్ బి12, ఫోలేట్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయి. ఇది నరాల మీద చాలా చెడు ప్రభావం చూపుతుంది. దీని వల్ల పాదాలు, చేతుల్లో జలదరింపు వంటి సమస్యలు తలెత్తుతాయి.


# ఈ టీ అలవాటు మంచిదే..!

## కరోనా ప్రమాదాన్ని తగ్గిస్తుంది - తాజా అధ్యయనం వెల్లడి



కరోనా వైరస్ దాదాపు రెండేళ్లకు పైగా యావత్ ప్రపంచం మొత్తాన్ని అల్లకల్లోలం చేసింది. కరోనా మహమ్మారి కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. అయితే, కరోనా వైరస్ సోకిన వారి రోగనిరోధక శక్తి ఎక్కువగా దెబ్బతింటోంది. ఇప్పుడు టీ తాగడం వల్ల కరోనా వైరస్ ముప్పు తగ్గుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఒక కప్పు టీ తాగడం వల్ల నోటిలోని కోవిడ్ వైరస్‌ను చంపడానికి అద్భుతాలు జరుగుతాయని తాజా అధ్యయనం తెలిపింది. కానీ, దీనివల్ల వైరస్‌ను పూర్తిగా నిరోధించలేం. టీ తాగడం వల్ల వైరస్ ప్రభావం తగ్గుతుందా లేదా..? అనే విషయాన్ని తెలుసుకోవడానికి పరిశోధకులు ఐదు రకాల టీలను పరీక్షించారు. ఇందుకోసం బ్లాక్ టీ, గ్రీన్ టీ, పుదీనా టీ, రాస్ప్ బెర్రీ టీ, యూకలిప్టస్ టీలను ఉపయోగించారు. ఇందులో ప్రామాణిక బ్లాక్ టీ కోవిడ్ వైరస్ స్థాయిలను 99.9శాతం తగ్గించడంలో సహాయపడుతుందని పరిశోధకులు గుర్తించారు. దీనిని అనుసరించి, పుదీనా, కోరిందకాయ, గ్రీన్ టీ, యూకలిప్టస్ టీలు 96శాతం స్థాయిలను తగ్గించగలవు. ఇది సహజంగా మొక్కలలో కనిపించే పాలీఫెనాల్స్, సూక్ష్మపోషకాలకు జమ అవుతుంది. లాలాజలంలో వైరస్‌ను నిష్క్రియం చేయడానికి గార్లింగ్ కూడా ఒక ప్రభావవంతమైన పరిష్కారం అని పరిశోధకులు కనుగొన్నారు. అయితే, ఇది టీకాకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయం కాదన్నారు. వైరాలజిస్ట్ ప్రకారం, వైరస్ కేవలం టీ తాగడం ద్వారా నివారించబడదు. ఎందుకంటే వైరస్ ముక్కులో కూడా ఏర్పడుతుంది. ఇది ఊపిరితిత్తులకు సులభంగా చేరుతుంది. కానీ టీ తాగడం ద్వారా వైరస్ ముప్పును కొద్దిగా తగ్గించుకోవచ్చు.

# డేంజర్.. వణుకు పుట్టిస్తున్న వెస్ట్ నెయిల్ ఫీవర్..



**ఒకరు మృతి.. ఇలాంటి లక్షణాలుంటే అలర్ట్..**


కేరళను వెస్ట్ నెయిల్ ఫీవర్ భయపెడుతోంది. ఈ ఫీవర్‌తో ఇప్పటివరకు ఒకరు చనిపోవడం, మరో ఇరువై మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మరీ ముఖ్యంగా రాష్ట్రంలోని మూడు జిల్లాలు%ొ% త్రిస్సూర్, మలప్పురం, కోజికోడ్‌లో ఈ ఫీవర్ వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో రాష్ట్రప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశాలు జారీ చేసింది. వెస్ట్ నైయిల్ ఫీవర్ అనేది ఒక రకమైన వైరల్ జ్వరమంటున్నారు కేరళలోని ఆరోగ్య నిపుణులు. ఇన్‌ఫెక్షన్ సోకిన క్యూలెక్స్ దోమ ద్వారా ఈ ఫీవర్ మనుషులకు సోకుతుందని చెబుతున్నారు. ఈ వెస్ట్ నైయిల్ ఫీవర్‌కు ఎలాంటి మందులు గానీ, టీకాలు గానీ లేవని పేర్కొన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి ఉన్న లక్షణాల ఆధారంగానే ట్రీట్మెంట్ చేస్తారని చెబుతున్నారు. వెస్ట్ నైయిల్ ఫీవర్ సోకకుండా ప్రతిఒక్కరూ అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇక రాష్ట్రంలో వెస్ట్ నెయిల్ ఫీవర్ వ్యాప్తి చెందడంతో ప్రజల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇంట్లోంచి బయటకు వెళ్లాలంటేనే జనం వణికిపోతున్నారు. ఈ భయాల నేపథ్యంలో కేరళ ఆరోగ్యశాఖ స్పందించింది. ఈ వెస్ట్ నైయిల్ ఫీవర్ రాష్ట్రంలో వ్యాప్తి చెందుతున్నప్పటికీ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెబుతున్నారు. ఫీవర్‌కు సంబంధించిన ఏవైనా లక్షణాలు కనిపిస్తే తక్షణమే ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక ప్రస్తుతం ఈ ఫీవర్ సోకి చికిత్స పొందుతున్న 20 మంది పరిస్థితి బాగానే ఉన్నట్లు తెలిపారు ఆరోగ్యశాఖ అధికారులు. మొత్తంగా%ొ% ఈ విషజ్వరంతో అలర్ట్ అయిన కేరళ ప్రభుత్వం%ొ% ఫీవర్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మెడికల్ క్యాంపుల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే కేరళ-తమిళనాడు సరిహద్దుల్లో రాకపోకలపై నిఘా పెట్టింది.

**ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. అలర్ట్..**

వెస్ట్ నెయిల్ ఫీవర్ వచ్చినప్పుడు ఈ క్రింది లక్షణాలు కనిపిస్తాయి..

పొత్తి కడుపు నొప్పి, జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి, ఆకలి లేకపోవడం, కండరాల నొప్పులు, వికారం, వాంతులు, అతిసారం, దద్దుర్లు.., శరీరంలో వాపు

# తొలి సంతకం మెగా డీఎస్సీపైనే..



- వికలాంగులకు ప్రతి నెలా రూ.6 వేల పెన్షన్
- సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
- నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్
- నరరూర రాక్షసులను కాదు...నడిపించే నాయకున్ని ఎన్నుకోండి
- నంద్యాల ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- భూమి మనది రా.. ఈ జగన్ ఎవుడురా...అనే పాటను సభలో ప్రజలకు వినిపించిన చంద్రబాబు

**నంద్యాల, విశ్వంవాయిస్ ప్రతినిధి**

టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతానని టీడీపీ అధినేత నార చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వికలాంగుల పింఛను రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...."ఎండను సైతం లెక్కచేయకుండా ఆడబిడ్డలు, కార్యకర్తలు అందరూ సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబర్ 9వ తారీఖు గుర్తొస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితే హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను. రాత్రి ఎవరో వచ్చి నేను ఉన్న బస్సు తలుపు కొట్టారు. ఎవరో దొంగలు వచ్చారనుకున్నా కానీ, దొంగ పోలీసులు వచ్చారు. తెల్లవారు జామున కిందకి వచ్చి ఎందుకొచ్చారయ్యా అని అడిగితే మిమ్మల్ని అరెస్టు చేయడానికి వచ్చాం అని చెప్పారు. నేను మాజీ ముఖ్యమంత్రిని ఎక్కడికి పారిపోను నన్ను అరెస్టు చేయాలంటే కారణం ఉండాలిగా. నోటీసు ఇవ్వాలి కదా ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని అడిగాను దానికి వాళ్ల సమాధానం కారులో ఇస్తాం, సాయంత్రం ఇస్తామని చెప్పి నన్ను బలవంతంగా అరెస్టు చేసి అమరావతికి తీసుకెళ్లారు. ఆరోపణలు చెప్పకుండా అరెస్టు చేసే అధికారం పోలీసులకు ఉందా? ఇలా చేయడం అన్యాయమా కాదా? తప్పా కాదా? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశాను. 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశాను. 30 ఏళ్లుగా పార్టీ నడిపాను. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాను. అలాంటి నన్నే మామూలుగా అరెస్టు చేశారంటే మీరు ఒక లెక్కా ఈ సైకో జగన్ కి. గత ఐదేళ్లు ఈ పరిపాలనలో ఇలాగే కొనసాగుతుంది. ఈ రోజు సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల సభలు పూర్తవుతాయి. రేపు ఆగితే ఎల్లుండు సైకో జగన్ ని ఇంటికి పంపే రోజు. సైకోని వదిలించుకోడానికి మీరందరూ సిద్ధమా.

**నన్ను చంపుతామని బెదిరించారు**

నా మీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా? జైల్లో నన్ను చంపుతామని బెదిరించారు అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వాళ్లు ఎవరి మెడకు వారు ఉరేసుకోవాల్సి వస్తుంది. నేనెప్పుడూ ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ ఆర్డర్ ని సక్రమంగా నడిపించాను. తిరుపతి దగ్గర 24 క్లేమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆ రోజు నన్ను ఆ వెంకటేశ్వర స్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచే గెలిచి వచ్చిన నేను ఈ సైకో కి భయపడతానా.

**నా శ్వాస ఉన్నంత వరకూ మీకోసమే**

నా శ్వాస ఉన్నంత వరకు తెలుగు జాతికోసం, మీ బిడ్డల భవిష్యత్తుకోసం, పేదవాళ్ల కోసమే పనిచేస్తా. ఈ రోజు రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి చేసి సంక్షేమాన్ని అందించాలి. హైదరాబాద్ అంత అభివృద్ధి జరగడానికి కారణం ఎవరు? ఇప్పుడు అక్కడ ఐటీ ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే. మీరు వాడుతున్న సెల్ ఫోన్లు తీసుకొచ్చాను. సైకో జగన్ తనకి ఫోను లేదు, అడ్రస్ లేదని అబద్ధాలు చెప్తున్నాడు. అలాంటి వాడు మిమ్మల్ని ఆదరిస్తాడా. 2014 లో ఎన్నో ఇబ్బందులు వచ్చాయి. హైదరాబాద్ ని అభివృద్ధి చేశా కానీ, ఆరోజు రెండు రాష్ట్రాలుగా విడిపోవడం వల్ల చాలా బాధపడ్డాను మీరు కూడా భయపడ్డారు. నేను ఈ రాష్ట్రాన్ని బాగు చేస్తాననే నమ్మకం మాత్రం నాకు ఉంది. రాజధాని లేని రాష్ట్రం రాజధానిగా అమరావతిని ప్లాన్ చేశాను. హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకుని అమరావతిని రాజధానిగా చేయలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏదంటే మూడుముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటాకాలాడుతున్నాడు. జగన్ విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేస్తాడంట ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి. మనకు రాజధాని లేకుండా నాశనం చేశాడు. గొప్ప రాజధానిని నిర్మించి పోలవరాన్ని 72 శాతం పూర్తి చేసి పోలవరం నీళు ,, గోదావరి నీళ్లు రాయలసీమ కు తెచ్చి బనకచర్లకు అందించాలనుకున్నా కానీ, జగన్ పోలవరాన్ని గోదావరిలో ముంచేశాడు.

**అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టీడీపీ**

రాష్ట్రంలో అభివృద్ధిని పుంతలు తొక్కించాను. నంద్యాలకు బై ఎలక్షన్ కి వచ్చి రోడ్లు వెడల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను. ఐదేళ్లయినా నేను కట్టిన ఇళ్లకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకివ్వలేదు. కరెంటు స్తంభాలు, శ్మశానాలను కూడా వదిలిపెట్టకుండా ఈ రంగులు పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకుని నేను మొత్తం మార్చేశానని చెప్తున్నాడు. నంద్యాల అభివృద్ధి కావాలంటే అది టీడీపీతోనే జరుగుతుంది. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాను. ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 లక్షల ఉద్యోగాలు కల్పించాను. రెండంకెల అభివృద్ధి చేశా. ఆదాయాన్ని పెంచి 100 సంక్షేమ కార్యక్రమాలు మీకిచ్చాను. దేశంలోని మూడు రాష్ట్రల్లో ఆంధ్రప్రదేశ్ ని నిలిపే బాధ్యత నాది. 78 ఏళ్లుగా నాకు రాజకీయంలో అనుభవం ఉంది. ఇప్పటికి 9 వ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా. నా జీవితంలో ఇలాంటి చేతగానీ దద్దమ్మను ముఖ్యమంత్రిగా ఎప్పుడూ చూడలేదు. కోవిడ్ వచ్చినప్పుడు కూడా వర్చువల్ సమావేశాలు పెట్టి మీకోసం పనిచేశా.

**వైసీపీ ప్రభుత్వంలో బాదుడే.. బాదుడు...**



ఎన్నికల ముందు పాదయాత్రకు వచ్చాడు. బుగ్గలు నిమిరాడు తలపై ముద్దులు పెట్టాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత పిడి గుద్దులు గుద్దాడు. అందుకే నేను 'ఇదేం ఖర్మ' అని ప్రోగ్రాంతో రాష్ట్రమంతా తిరిగి సమీక్ష చేసి మీకు అండగా నిలబడ్డాను. శుక్రవారం వస్తే చాలు పోలీసులు గోడలు దూకుతారు. మరోవైపు వైసీపీ నాయకులు ప్రొక్లేన్లు తీసుకొస్తారు. ఎవరైనా ఎదురు మాట్లడితే వాళ్ల ఇళ్లు కూల్చివేస్తారు. వీళ్లకి కూల్చడం తెలుసు గానీ, కట్టడం తెలియదు. విధ్వంసం మొదలయ్యింది మా ఇంటి పక్కన ఉన్న ప్రజా వేదిక కూల్చివేతతోనే అప్పటినుండి ఈ సైకో జగన్ రెడ్డి దేనిని వదిలి పెట్టకుండా కూల్చివేస్తూ వస్తున్నాడు.

**సాగునీటి రంగాలన్నీ సర్వనాశనం**

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి రంగాల్ని సర్వనాశనం చేశాడు. సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రజంటేషన్ నిర్వహించి నందికొట్కూరు, శ్రీశైలం దగ్గర ప్రారంభించి పది రోజుల్లో రాష్ట్రమంతా తిరిగాను. అంగళ్లులో నామీద దాడి చేసి తిరిగి నా మీదే కేసు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టినా దూసుకెళ్తా ఏం చేస్తారో చేసుకోండి అని ముందుకు వెళ్లాను. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. 2019 లో 52 సీట్లకు 42 గెలిపించారు. కులంపేరు, మతం పేరు, చెప్పి ఓట్లు వేయించుకుని మిమ్మల్ని గోదావరిలో ముంచేశాడు. నేను కూడా రాయలసీమ బిడ్డనే ఈ గడ్డపైనే పుట్టాను. మీ అందరి అభిమానంతో రాజకీయల్లో దూసుకెళ్తూ అందరి దగ్గర గౌరవాన్ని సంపాదించా.

**ప్రజలందరికీ కొన్ని ప్రశ్నలు**

మీకు విధ్వంస పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి, డ్రగ్స్, కావాలా? నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? ల్యాండ్ గ్రాబింగ్ కావాలా? నడుములు విరిచే దారుణమైన రోడ్లు కావాలా? రహదారి భద్రత కావాలా? రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేసే దొంగ కావాలా? మీ ఖర్చులు తగ్గించి ఆదాయాన్ని పెంచే నాయకుడు కావాలా?

**నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు**

గతంలో రూ. 40 ఉండే క్వార్టర్ బాటిల్ ఈ రోజు రూ.200 అయింది. అది కూడా జే ట్యాక్స్ తో 'జే బ్రాండ్' మద్యం. చిన్న చిన్న కొట్లులో కూడా ఆన్ లైన్ పేమెంట్ విధానం ఉంది మరి మందు షాపుల్లో ఎందుకు లేదు. మద్యపాన నిషేదమని మాట తప్పాడు. జగన్ మోసకారి, ప్రజల్ని పీక్కు తినే పీనుగు. మద్యం షాపుల్లో ఆన్ లైన్ పేమెంట్ ఎందుకు లేదో చెప్పే దమ్ము జగన్ రెడ్డికి ఉందా. నేను అధికారంలోకి వచ్చిన తర్వాత జే బ్రాండ్ రద్దు చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడతా. ధరలు కూడా నియంత్రిస్తా. కరెంటు బిల్లు నియంత్రణ కావాలా? షాకు కొట్టే కరెంటు బిల్లులు కావాలా ? గతంలో రూ.200 తో నాణ్యమైన కరెంటు ఉంటే ఇప్పుడు రూ.1000 కు పెంచారు. ఉచిత ఇసుక కావలా ? ఇసుక మాఫియా కావాలా? మళ్లీ ఈసారి ఎన్నికల్లో ఎక్కడైనా ఫ్యాను తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లీ కష్టాలే.

**గతంలో బాబాయి శవంతో శవరాజకీయం**

జగన్ రెడ్డి మీ బాబాయిని చంపిందెవరు నిజం చెప్పాలి. నీ చెల్లెల్లు అడిగారు, నేను అడిగాను, ప్రజలు అడుగుతున్నారు సమాధానం చెప్పగలవా. కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ప్రజలకొద్దు మీకు సంక్షేమం కావాలి. బాబాయిని గొడ్డలితో చంపి, చెల్లెల్ని కారెక్టర్ గురించి మాట్లాడే వాడిని మీరు నమ్ముతారా? ఆఖరికి తన కన్న తల్లి శీలాన్ని కూడా తప్పుపట్టిన దుర్మార్గుడు జగన్. తల్లిని రాజకీయాలకు ఉపయోగించుకుని అవసరం తీరాక గెంటేశాడు. మీకోసం నేనొక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చాడు. చిలకలూరి పేట సభలో జగన్ మాట్లాడారు ఈ ఎన్నికల్లో జగన్ కి ఓటేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పాడు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాన్ని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ల వల్ల ఎవరికీ అభివృద్ధి జరగలేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడా మీ అకౌంట్లకు డబ్బులు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్ని గంటల సమయం పడుతుందో. దొంగ మాటలు చెప్పి రాజకీయ లబ్ది కోసం ఎన్నికల ముందు డబ్బులు ఇస్తానని మాయమాటలు చెప్తున్నాడు. 99 శాతం హామీలన్ని పూర్తి చేశాడంటా. అక్కలకు, చెల్లెల్లకు ఇళ్లు కట్టించాడట. టీడీపీ వచ్చిన తర్వాత సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి పేదవాళ్లకి పంచుతానని హామీ ఇస్తున్నా.

**గొప్ప నాయకుడు పవన్**

నా మిత్రుడు పవన్ కళ్యాణ్ సినీ రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడా నిజమైన హీరో. ప్రజల కోసం పనిచేసే వ్యక్తి. జనసేన జెండాలు పట్టుకుని అల్లు అర్జున్ వస్తే తప్పుడు రాజకీయాలు, చౌక రాజకీయాలు చేశారు. వైసీపీ వాళ్లంతా పనికిమాలిన రాజకీయాలు, చెత్త రాజకీయాలు చేస్తున్నారు. పెద్ద సైకో తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటే చిన్న సైకో నంద్యాలలో ఉన్నాడు. అతనే సండే ఎమ్మెల్యే సండే మాత్రమే వస్తాడు. అతనిని శాశ్వతంగా ఇంటికి పంపిద్దాం.

**సూపర్ -6 తో అభివృద్ధి**

ఈరోజు మీకోసం సూపర్-6 పథకాలు తీసుకొచ్చాం. మహాశక్తి పథకం కింద ప్రతి ఒక్క ఆడబిడ్డకు రూ. 1500లు, సంవత్సరానికి రూ.18 వేలు, 5 సంవత్సరాలకు రూ. 90 వేలు ఇస్తా. ఇంట్లో ముగ్గురుంటే రూ.18 వేలు చొప్పున సంవత్సరానికి రూ.58వేలు ఐదేళ్లకు 2 లక్షల 70 వేలు మీకు ఇస్తా. 'తల్లికి వందనం' కింద ఇంట్లో చదువుకునే బిడ్డలు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున ఇస్తా. నలుగురు బిడ్డలుంటే రూ.60 వేలు ఇస్తా. 'దీపం' పథకం కింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.

**యువతకు ఉద్యోగ భవిష్యత్తు**

యువతకు ఉద్యోగాలు రావాలంటే బాబు, పవన్ కళ్యాణ్ రావాలి. సంవత్సరానికి 4 లక్షల చొప్పున ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తా. రైతులకు అన్నదాత కింద రూ.20 వేలు ఇస్తా. ప్రాజెక్టులు పూర్తి చేస్తా. పరిశ్రమలు తీసుకొస్తా. పింఛన్లు రూ.200 నుండి రూ.2000 కు పెంచిన పార్టీ టీడీపీ. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.4 వేలు ఇంటికి తీసుకొచ్చి ఇస్తాం. పాత బకాయిలతో కలిపి జులైలో రూ.7 వేలు ఇస్తా. దివ్యాంగులకు రూ.6 వేలు జులైలో రూ.12 వేలు ఇస్తా. గత రెండు నెలలుగా పింఛన్లు ఇంటి దగ్గర ఇవ్వకుండా ముసలి వాళ్లని బ్యాంకులు చుట్టూ తిప్పి శవరాజకీయాలు చేసిన దుర్మార్గుడు ఈ జగన్.

**మీ భూమి మీ హక్కు**

మీ భూమి మీది కాదంట. జగన్ భూహక్కు చట్టం కింద మీకిచ్చాడట. మీ భూమి పాస్ పుస్తకం పైన రాజముద్ర ఉండాలి లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫొటో కాదు. మన ఆస్తులు మనం అమ్ముకోవాలి అంటే జగన్ రెడ్డి అనుమతి కావాలంట. మన ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు తన దగ్గర పెట్టుకుని, మనకు జిరాక్స్ కాపీలు ఇస్తామని చెబుతున్నారు. ఈ జిరాక్స్ కాపీ ఎందుకు పనికొస్తుంది? ముడ్డి, మూతి తుడుచుకోవడానికి తప్ప. మనలను జగన్ రెడ్డి బానిసలు అనుకుంటున్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బ కొడితే జగన్ రెడ్డి గూబ గుయ్ అనాలి. మనం ఏమీ చేయలేమనే చిన్న చూపుతో మన ఆస్తులకే టెండర్ పెట్టాలని జగన్ రెడ్డి చూస్తున్నాడు. సైకో జగన్ ను వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి వైసీపీని, జగన్ ను భూస్థాపితం చేస్తామని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరిస్తున్నా. నేనొచ్చిన తర్వాత రెండో సంతకం ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును తీసేస్తానని హామీ ఇస్తున్నా.


**మైనార్టీల సంక్షేమాభివృద్ధి కోసం**

అన్న క్యాంటిన్లు, దుల్హాన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా, మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సూరెన్స్ కూడా తీసుకొస్తాను. మైనార్టీలు ఎక్కువగా ఉండే ప్రాంతం నంద్యాల. కర్నూలులో, హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్సిటీలు కట్టించా. ఉర్దూను రెండో భాషగా చేశా. కడప, విజయవాడలో ఆజ్ హౌస్‌లు కట్టించా. దుల్హాన్ ఇచ్చా. ఇమామ్, మౌజామ్ లకు రూ. 5వేలు ఇచ్చా. వైసీపీ నాయకులు ఎన్నార్సీ గురించి, సీఏ గురించి మాట్లడుతున్నారు. పార్లమెంట్ లో దొంగ ఓట్లు వేసి ఎవరు పాస్ చేశారు. ఢిల్లీలో గలీజు రాజకీయలు చేసి గ్లలీ కొచ్చి ఇతరులపై నిందలు వేస్తారు. మైనార్టీలకు 2014 లో 4 శాతం రిజర్వేషన్లు కాపాడా. మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా. ఆజ్ యాత్రకు వెళ్లే వాళ్లకు లక్ష రూపాయలు సహాయం చేస్తా. ఇమౌములకు మౌజామ్ లకు రూ.10 వేలు ఇస్తా. క్వాజీలకు గుర్తించే బాధ్యత నాది. ముస్లీంల ఓట్లన్నీ టీడీపీ కే వేయాలి. మాదిగలకు కూడా ఎ,బి,సి,డి కేటగిరీ పెట్టి న్యాయం చేస్తా. బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. లక్షా యాభై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి వాళ్లకు కూడా న్యాయం చేస్తా. నేను అబ్దుల్ కలామ్ ని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా చేస్తే. జగన్ రెడ్డి అబ్దుల్ సలీం ని వేదించి నలుగురు కుటుంబ సభ్యులను భయపెట్టి చనిపోయేలా చేశాడు. మిస్బాను పొట్టన పెట్టుకున్నారు. ఇలా అనేక మందిని చంపేశారు. అబ్దుల్ కలాంని ప్రెసిడెంట్ చేసిన పార్టీ కావాలా? అబ్దుల్ సలీంను చంపేసిన పార్టీ కావాలా? రేపు ఎన్నికల్లో క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టీడీపీ అభ్యర్థి ఫరూఖ్ కి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నా.



# జగన్ వేధింపులతో పక్కరాష్ట్రాలకు పరిశ్రమల పరార్!







**రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే ప్రజాగళం కూటమి ఏర్పాటు**

**భూమన కుటుంబానికి ఓటేస్తే తిరుపతిని అమ్మేస్తారు**

**తిరుపతి రోడ్ షోలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్**



**తిరుపతి విశ్వంవాయిస్ ప్రతినిధి**

2019లో రాయలసీమ మీ బిడ్డనంటూ వచ్చి ముద్దులు పెట్టారు, అందరం మోసపోయాం. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్. రాయలసీమలో ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయలేదు. ఆయన అధికారంలోకి వచ్చాక కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతిలో కూటమి ఆధ్వర్యాన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాతో కలిసి యువనేత రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... తిరుపతి అంటే అమర్ రాజా, అమర్ రాజా అంటే తిరుపతి. అలాంటి కంపెనీపై వేధింపులకు పాల్పడ్డారు. దీంతో వారు పక్క రాష్ట్రానికి వెళ్లి తమ ప్లాంట్ ను ఏర్పాటుచేసుకున్నారు. ఆ ఒక్క నిర్ణయం వల్ల ఇక్కడ 20వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు.

**రాయలసీమకు నీరిస్తే బంగారు పంటలు**

రాయలసీమకు నీళ్లిస్తే బంగారమే పండిస్తారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ తెలుగుగంగ ద్వారా నీరు పారించి బంగారం పండించారు. 2014 నుంచి ఇప్పటివరకు మోడీ గారి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల బండిలాగా ముందుతు తీసుకెళ్లారు. మోడీ గారు ప్రధానిగా ఉన్నప్పుడు నేను పంచాయితీ రాజ్, ఐటీ శాఖ మంత్రిగా చేశా. చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో అనేక పరిశ్రమలు తిరుపతికి తీసుకువచ్చాం. ఆనాడు ఒక లక్ష్యంతో పనిచేశాం. కనీసం 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని ఈ రోజు గర్వంగా చెబుతున్నా. ఇదే తిరుపతి కేంద్రంగా 50వేల మంది ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో పనిచేస్తున్నారు. ఒక ఫాక్స్ కాన్, సెల్ కాన్, టీసీఎస్, జోహో లాంటి అనేక పరిశ్రమలు తీసుకువచ్చి తిరుపతిలోనే కాదు.. రాయలసీమలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించాం.

యుద్ధప్రాతిపదికన పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

వికసిత భారత్ మోడీ లక్ష్యం. వికసిత ఆంధ్రప్రదేశ్ చంద్రబాబునాయుడు, పవనన్న లక్ష్యం. పొత్తు కోసం మొదట త్యాగం చేసింది పవనన్న. ఈ రోజు ప్రజల తరపున పోరాడుతోంది మన పవనన్న. రాష్ట్రాన్ని, రాయలసీమను కాపాడుకునేందుకు ఈ ప్రజాగళం కూటమి ఏర్పడింది. మీకు అండగా నిలబడతాం. పెండింగ్ ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం. తిరుపతి అవకాశాల గని. మేకిన్ ఇండియాలో తిరుపతి భాగస్వామిగా ఉంది. తిరుపతిలో అనేక ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు వచ్చేందుకు సహకరించిన మోడీ గారికి ధన్యవాదాలు. తిరుపతి విమానాశ్రయం పరిసరాల్లో వచ్చిన పరిశ్రమల్లో 50వేల మంది పనిచేస్తున్నారు. తిరుపతిలో యువతకు ఉద్యోగాల కల్పన కోసం మీతో కలిసి ప్రయాణించేందుకు ఎదురుచూస్తున్నాం.




భూకబ్జాల్లో మునిగిన భూమన కుటుంబం

తిరుపతిలో ఎక్కడ చూసినా భూకబ్జాలు, దందాలే. భూమన కుటుంబానికి డబ్బులు ఇస్తేగాని ఇక్కడ పనిజరగని పరిస్థితి. మటన్ షాప్, చికెన్ షాప్ దగ్గర నుంచి సామాన్యుల వరకు కూడా ఎవరినీ వదిలిపెట్టలేదు. ఇప్పుడు చిన్న తమ్ముడు వచ్చాడు. పొరపాటున చిన్న తమ్ముడికి ఓటేస్తే తిరుమల కూడా అమ్మేస్తారు. వైకాపా నాయకులు ఓట్లు కొనుగోలు చేసేందుకు వస్తారు. అవి మన డబ్బులే తీసుకోండి. గతంలో ఇసుక ధర రూ.వెయ్యి ఉండేది, ఇప్పుడు రూ.5వేలు చేశారు. గతంలో క్వార్టర్ బాటిల్ ధర రూ.60 ఉండేది. ఇప్పుడు రూ.180 చేశారు. ఆ దోపిడీ సొమ్ముతో వస్తున్నారు. తీసుకోండి.. తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆరణి శ్రీనివాసులకు గాజుగుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరుతున్నా. ఎంపీ అభ్యర్థిగా కమలం గుర్తుపై పోటీచేస్తున్న వరప్రసాద్ ను గెలిపించాలని కోరుతున్నా. గతంలో ఇదే వీధిలో పాదయాత్ర చేశా. మీరు పడుతున్న కష్టాలు చూశా. నెల రోజుల్లో కూటమి ప్రభుత్వం వస్తుంది. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటానని యువనేత లోకేష్ చెప్పారు.

సినీ వాయిస్ CINEMA



# ఎంతకాలమైందో చూసి..

దాదాపు రెండు దశాబ్దాల క్రితం సూపర్ స్టార్ మహేష్ సరసన టక్కరి దొంగ చిత్రంలో నటించింది బిపాసబసు. ఇప్పటి వయసు 46 ఏళ్లు. ఇప్పటికీ నవయవ్వన రూపంతో టీనేజర్ నే తలపిస్తోంది ఈ అందాల నటి. దాదాపు రెండు దశాబ్ధాల క్రితం సూపర్ స్టార్ మహేష్ సరసన 'టక్కరి దొంగ' చిత్రంలో నటించింది బిపాసబసు. టోన్డ్ బాడీ, అందమైన కళ్లతో ఈ భామ మాయ చేసింది. అయితే టక్కరిదొంగ పరాజయం బిపాసాను నిరాశపరిచింది.. హీరోయిన్ నటిస్తూనే టీవీ నటుడు కరణ్ సింగ్ గ్రోవర్ ని బిపాసా పెళ్లాడింది. ప్రస్తుతం ఈ జంటకు దేవి అనే కుమార్తె ఉంది. . బిపాసా పెళ్లి తర్వాతా వేడెక్కించే ఫోటోషఉట్ల విషయంలో ఎక్కడా తగ్గలేదు. బిప్స్ బీచ్ వెకేషన్స్ లో చెలరేగడం కొత్తేమీ కాదు. తాజాగా అలాంటి ఒక స్పెషల్ ఫోటోషఉట్ నుంచి బిపాసా లుక్ ఒకటి అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇది బీచ్ వెకేషన్.. పూల్ సైడ్ ట్రీట్.. నేను సూర్య రశ్మిని ఎంచుకున్నాను.. నన్ను నేను ప్రేమిస్తున్నాను%ౌ% బిపాసా చాలా వేడిగా ఉందంటూ పలువురు కాంప్లిమెంట్లు ఇచ్చారు.

# బ్లాక్ డెనిమ్‌లో రాగిణి

రాగిణి ద్వివేది 'ఫెమినా మిస్ ఇండియా' ర్యాంప్ నుండి కన్నడ చిత్ర పరిశ్రమలో ప్రవేశించిన బ్యూటీ. మిరుమిట్లు గొలిపే లైట్నింగ్ కాంతుల నడుమ మోడల్ గా రాణించి, అటుపై నటిగా కెరీర్ ని ప్రారంభించింది. ఈ ప్రయాణం తన ప్రతిభకు, పట్టుదలకు, అభిరుచికి నిదర్శనం. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, లాక్మే ఫ్యాషన్ వీక్, శ్రీలంక ఫ్యాషన్ వీక్ వంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లలో షైన్ అయిన రాగిణి వేగంగా ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసింది. రోహిత్ బాల్, తరుణ్ తహిలియాని, సభ్యసాచి ముఖర్జీ వంటి ప్రఖ్యాత డిజైనర్లతో తన అనుబంధం స్టైల్ ఐకాన్ హెూదాను మరింత పటిష్టం చేసింది. నటిగా విలక్షణత గ్లామర్ కోణం రాగిణిని స్టార్‌డమ్ దిశగా నడిపించాయి. ఫెమినా మిస్ ఇండియాలో పాల్గొని విజయం సాధించిన తర్వాత, మిస్ బ్యూటిఫుల్ హెయిర్ బిరుదును పొందింది. తాజాగా పాపులర్ కన్నడ మ్యాగజైన్ 'చిత్రసంతే' మ్యాగజైన్ 125వ ప్రత్యేక కవర్ షఉట్ పై మెరిసింది. ఏస్ ఫోటోగ్రాఫర్ కిరణ్ వెంకటరమణప్ప ఈ ఫోటోషఉట్ సూత్రధారి అని రాగిణి తెలిపారు. బ్లాక్ కలర్ డెనిమ్ నిక్కరు ధరించిన రాగిణి .. కాంబినేషన్ స్కార్ఫ్ టాప్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. రాగిణి డేర్ డెవిల్ బోల్డ్ ఫోటోషఉట్లకు మారుపేరు. అలాంటి మరో హాట్ ఫోటోషఉట్ ఇది.



## సౌందర్య ప్రకటనలో

# నటించేది లేదు


నటిగా తనకంటూ కొన్ని ప్రామాణికాలను పెట్టుకున్న హీరోయిన్ సాయిపల్లవి. వైద్య విద్యను పూర్తిచేసిన ఆమె నటిగా తొలి చిత్రంతోనే విజయంతో పాటు ప్రశంసలు అందుకున్న విషయం తెలిసిందే. మలయాళం, తెలుగు, తమిళం భాషల్లోనూ నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. నటిగా కొన్ని నిర్ధిష్టమైన భావాలకు కట్టుబడి ఉన్నారు. ముఖ్యంగా గ్లామర్‌కు దూరంగా ఉంటడం. సహజత్వానికి ప్రాధాన్యత నివ్వడం. నటనకు అవకాశం ఉన్న పాత్రల్లోనే నటించాలనుకోవడం వంటి విషయాల్లో చాలా క్లియర్‌గా ఉంటారు. రామాయణ్ చిత్రంలో సీతగా నటించే అవకాశం వరించింది. తెలుగులో నాగచైతన్య సరసన తండేల్ చిత్రంలో నటిస్తున్నారు. తమిళంలో శివకార్తీకేయన్‌కు జంటగా నటిస్తున్న అమరన్ చిత్రాన్ని పూర్తి చేశారు. ఓ సౌందర్య వాణిజ్య ప్రకటనలో నటిస్తే రూ.2 కోట్లు ఇస్తామని ఆ సంస్థ అధినేత ఇచ్చిన ఆఫర్‌ను ఆమె సున్నితంగా తిరస్కరించారు. అలాంటి సౌందర్య వస్తువులతో ప్రజలకు సైడ్ ఎఫెక్ట్స్ కలుగుతాయన్న కారణంగానే ఆమె తిరస్కరించారు.



క్రీడా వాయిస్

# చరిత్ర సృష్టించిన ఐపీఎల్ 17వ సీజన్!

**ఈ సీజన్‌లో ఇప్పటివరకు మొత్తం 14 శతకాల నమోదు**
**మరే ఐపీఎల్ సీజన్‌లోనూ ఇన్ని సెంచరీలు నమోదుకాని వైనం**
**నిన్నటి మ్యాచులో గిల్ కొట్టిన శతకం ఐపీఎల్‌లో 100వ సెంచరీ**
**2023 ఐపీఎల్ సీజన్‌లో 12 సెంచరీలు**
**2022 ఐపీఎల్‌లో ఎనిమిది శతకాలు**



ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 17వ సీజన్ చరిత్ర సృష్టించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు మొత్తం 14 శతకాలు నమోదయ్యాయి. మరే సీజన్‌లోనూ ఇన్ని సెంచరీలు నమోదు కాకపోవడం గమనార్హం. శుక్రవారం అహ్మదాబాద్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (జీటీ) బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ సెంచరీలు బాదడంతో ఈసారి శతకాల సంఖ్య 14కు చేరింది. కాగా, నిన్నటి మ్యాచులో గిల్ కొట్టిన శతకం ఐపీఎల్‌లో 100వ సెంచరీ కావడం విశేషం. ఇక ఈసారి నమోదైన ఈ 14 శతకాలలో రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ జాస్ బట్లర్ 2, సునీల్ నరైన్ (కేకేఆర్), మార్కస్ స్టోయినిస్ (ఎల్ఎస్‌జీ), విల్ జాక్స్ (ఆర్‌సీబీ), రోహిత్ శర్మ (ఎంఐ), విరాట్ కోహ్లీ (ఆర్‌సీబీ), సూర్యకుమార్ యాదవ్ (ఎంఐ), ట్రావిస్ హెడ్ (ఎస్ఆర్‌హెచ్), జానీ బెయిర్‌స్టో (పీబీకేఎస్), రుతురాజ్ గైక్వాడ్ (సీఎస్‌కే), శుభ్‌మన్ గిల్ (జీటీ), సాయి సుదర్శన్ (జీటీ), యశస్వి జైస్వాల్ (ఆర్ఆర్) చెరో సెంచరీ కొట్టారు.

**2023 ఐపీఎల్ సీజన్‌లో 12 సెంచరీలు**

కాగా, 2023 ఐపీఎల్ సీజన్‌లో మొత్తం 12 శతకాలు నమోదయ్యాయి. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే తొలిసారి ఒక ఎడిషన్‌లో 10కి పైగా సెంచరీలు వచ్చాయి. గత సీజన్‌లో తొమ్మిది మంది బ్యాటర్లు సెంచరీలు బాదారు. ఆరెంజ్ క్యాప్ గెలిచిన గిల్ ఏకంగా మూడు శతకాలు నమోదు చేయడం విశేషం. అలాగే విరాట్ కోహ్లీ రెండు సెంచరీలు నమోదు చేశాడు. ఈ సీజన్‌లో సెంచరీలు చేసిన ఇతర బ్యాటర్లు: జైస్వాల్ (ఆర్ఆర్), సూర్యకుమార్ (ఎంఐ), కామెరాన్ గ్రీన్ (ఎంఐ), హెన్రిచ్ క్లాసెన్ (ఎస్ఆర్‌హెచ్), వెంకటేష్ అయ్యర్ (కేకేఆర్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (పీబీకేఎస్), హ్యారీ బ్రూక్ (ఎస్ఆర్‌హెచ్).

**2022 ఐపీఎల్‌లో 8 సెంచరీలు**

2022 సీజన్‌లో 8 శతకాలు నమోదు కాగా, జాస్ బట్లర్ ఒక్కడే నాలుగు సెంచరీలు కొట్టడం విశేషం. అలాగే నాలుగు అర్ధసెంచరీలు కూడా చేశాడు. ఈ సీజన్‌లో 17 మ్యాచుల్లో బట్లర్ 57.53 సగటుతో ఏకంగా 863 పరుగులు చేశాడు. ఇక ఎల్ఎస్‌జీ ఆటగాడు కేఎల్ రాహుల్ రెండు సెంచరీలు చేశాడు. అతను ఈ ఐపీఎల్ లో 51.33 సగటుతో 616 పరుగులు బాదాడు. అలాగే రజత్ పాటిదార్ (ఆర్‌సీబీ), క్వింటన్ డి కాక్ (ఎల్ఎస్‌జీ) ఒక్కో శతకాలు కొట్టారు.

**ఐపీఎల్ 2016 సీజన్‌లో 7 సెంచరీలు నమోదు**

ఐపీఎల్ 2016 సీజన్‌లో విరాట్ కోహ్లీదే ఆధిపత్యం. ఆ సీజన్‌లో 81.08 సగటులో ఏకంగా 973 పరుగులు నమోదు చేశాడు. ఇందులో నాలుగు శతకాలు, ఏడు అర్ధ శతకాలు ఉన్నాయి. మరో ముగ్గురు బ్యాటర్లు ఒక్కో సెంచరీ కొట్టారు. వారే.. స్టీవ్ స్మిత్ (ఆర్‌పీఎస్), క్వింటన్ డి కాక్ (డీసీ), ఏబీ డివిలియర్స్ (ఆర్‌సీబీ). అలాగే 2008, 2011, 2012, 2019 సీజన్లలో ఆరు చొప్పున సెంచరీలు నమోదయ్యాయి. ౦౦

# ఉత్కంఠ పోరులో ముంబైపై కోల్‌కత్తా గెలుపు

**వర్షం దెబ్బకు 16 ఓవర్లకు మ్యాచ్ గుర్తింపు**
**158 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక చతికిలపడ్డ ముంబై**

ఐపీఎల్ 2024లో అదిరే ప్రదర్శన చేస్తున్న కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు.. ప్లే ఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది. శనివారం ముంబై ఇండియన్స్‌ను 18 పరుగుల తేడాతో ఓడించింది. ఈ ఫలితంతో సీజన్‌లో 9వ విజయాన్ని నమోదు చేసి.. టేబుల్ టాపర్ ప్లేసును సుస్థిరం చేసుకుంది. అటు ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన ముంబై.. సీజన్‌లో 9వ ఓటమిని నమోదు చేసింది.

......

ఈ ఐపీఎల్ సీజన్ లో అధికారికంగా ప్లే ఆఫ్స్ చేరిన తొలి జట్టుగా కోల్‌కతా నైట్ రైడర్స్ నిలిచింది. శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచులో 18 పరుగుల తేడాతో గెలుపొందిన కేకేఆర్.. ఈ ఫీట్ సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 16 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్.. 157/7 పరుగులు చేయగా.. అనంతరం ముంబై 139/8కి పరిమితమైంది.

158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 5 ఓవర్లు ముగిసే సరికి 59/0తో నిలిచింది. ఇషాన్ కిషన్ 22 బంతుల్లో 40 రన్స్ చేశాడు. అయితే స్వల్ప వ్యవధిలో వికెట్లు తీసిన కోల్‌కతా బౌలర్లు మ్యాచును రసవత్తరంగా మార్చేశారు. రోహిత్ శర్మ (19), సూర్యకుమార్ యాదవ్ (11), హార్దిక్ పాండ్యా (2), టిమ్ డేవిడ్ (0), నేహాల్ వధేరా (3)లు స్వల్ప స్కోరుకే ఔట్ అయ్యారు. దీంతో ముంబై ఇండియన్స్ ఓటమి ఖరారైంది.కానీ చివర్లో తిలక్ వర్మ (17 బంతుల్లో 32 రన్స్), నమన్ ధీర్ (6 బంతుల్లో 17 రన్స్)లు కోల్‌కతా బౌలర్లను భయపెట్టారు. వారిద్దరూ చివర్లో ఔట్ కావడంతో ముంబై నిర్ణీత 16 ఓవర్లలో 139/8 పరుగులకు పరిమితమైంది. దీంతో కేకేఆర్ 18 పరుగుల తేడాతో గెలిచి.. సగర్వంగా ప్లే ఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది. కేకేఆర్ బౌలర్లలో ఆండ్రీ రసెల్ 2, వరుణ్ చక్రవర్తి 2, హర్షిత్ రానా 2, సునీల్ నరైన్ ఒక వికెట్ తీశారు.అంతకుముందు




బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 16 ఓవర్లలో 157/7 పరుగులు చేసింది. ఈ సీజన్‌లో విశేషంగా రాణిస్తున్న ఓపెనర్లు ఫిలిప్ లాస్ట్ (6), సునీల్ నరైన్ (0)లను ముంబై బౌలర్లు రెండు ఓవర్లు పూర్తికాకముందే పెవిలియన్ పంపించారు. కానీ వెంకటేశ్ అయ్యర్ (21 బంతుల్లో 42 రన్స్), నితీశ్ రానా (23 బంతుల్లో 33 రన్స్) రాణించారు. ముంబై బౌలర్లలో జస్ ప్రీత్ బుమ్రా 2, పియూష్ చావ్లా 2, నువాన్ తుషారా 1, అన్షుల్ కంబోజ్ 1 వికెట్ పడగొట్టారు.

# ఓడినా.. గెలిచినా పట్టించుకోరు.. ధోనీ ఎంటర్‌టైన్ చేస్తున్నాడంతే: సెహ్వాగ్

ఐపీఎల్ 17వ సీజన్‌లో చెన్నై ఓటమిని చవిచూసింది. గుజరాత్ అద్భుత ప్రదర్శనతో 35 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే, సీఎస్కే ఓడినా ఆ జట్టు అభిమానులు మాత్రం ఒకింత సంబరపడ్డారు.దానికి కారణం ఎంఎస్ ధోనీ (%మీా ఇష్ట్రశీఅఱ%) బ్యాటింగ్‌కు రావడమే. ఎనిమిదో స్థానంలో క్రీజ్‌లోకి వచ్చిన అతడు కేవలం 11 బంతుల్లోనే ఒక్క ఫోర్, మూడు సిక్సర్లతో 26 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. రషీద్ ఖాన్ వేసిన చివరి ఓవర్‌లో రెండు సిక్స్‌లు బాదేశాడు. తమ జట్టు ఓడిపోతుందని తెలిసినా.. ధోనీ ఇన్నింగ్స్‌తో చెన్నై అభిమానులు మాత్రం చివరివరకూ ఉత్సాహంగా ఉన్నారు. ఇదే అంశంపై భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

"ఇకనుంచి మనం ధోనీ బ్యాటింగ్ స్థానంపై చర్చలు ఆపేయాలి. అతడు ఏం చేయాలనుకుంటున్నాడనే దానిపై పూర్తి అవగాహన ఉంది. ఎలా ఆడాలనేది అతడి ఇష్టం.



ఒకవేళ మీరు చెన్నై గెలవాలని కోరుకుంటే మాత్రం ఇప్పుడు ధోనీ ఆడుతున్న స్ట్రైక్‌రేట్‌తో జట్టులోని మిగతా ప్లేయర్లూ ఆడాలి. అప్పుడు సులువుగా సీఎస్కే గెలుస్తుంది. మ్యాచ్‌ను చూడటానికి వచ్చే అభిమానులు టికెట్ కొనుగోలు చేసిన మొత్తానికి ఎంటర్‌టైన్‌మెంట్ దొరికినట్లే. మైదానం నలువైపులా భారీ షాట్లతో విరుచుకుపడుతూ బౌండరీల వర్షం కురిపిస్తున్నాడు. తమ జట్టు విజయం సాధించినా.. ఓడిపోయినా వారికి అవసరం లేదు. ధోనీ బాగా ఆడితే చాలు. ప్రేక్షకులు కూడా దీనిని చూసేందుకే వస్తున్నారు. 'కెప్టెన్ కూల్' ఎంటర్‌టైన్ చేసేందుకే ఆడుతున్నాడు" అని సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు.

**అభిమానికి ఆలింగనం..**

గుజరాత్‌తో మ్యాచ్ చివరి ఓవర్ జరుగుతుండగా.. ఓ అభిమాని మైదానంలోకి దూసుకొచ్చాడు. మరొకరైతే సదరు ఫ్యాన్‌కు దూరంగా వెళ్లేందుకు ప్రయత్నించడమో లేకపోతే సెక్యూరిటీని పిలిచి అప్పగించడమో చేస్తారు. కానీ, ధోనీ మాత్రం సదరు అభిమానిని ఆలింగనం చేసుకుని సర్ది చెప్పి బయటకు పంపించాడు. ఇప్పుడా వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తన జట్టు ఓడిపోతుందనే నిరుత్సాహం ఏమాత్రం కనపడనీయకుండా అభిమాన క్రికెటర్ ఇలా ప్రవర్తించడంతో ప్రతిఒక్కరూ ఫిదా అయ్యారు. ఆ సమయంలో ఈ సంఘటనను కెమెరామెన్ చూపించకుండా గ్యాలరీల వైపు మళ్లించడంతో కొందరు అభిమానులు 'ఇలాంటివి చూపించకుండా చేయడం' ఏంటని నెట్టింట కామెంట్లు చేస్తున్నారు.






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com